http://www.agnidharanews.com

# అగ్నిధార

గురువారం 21 మే 2026

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## పేదలకు ఉచిత వైద్యం తప్పనిసరి..

- ప్రైవేట్ ఆసుపత్రులకు సుప్రీంకోర్టు గట్టి హెచ్చరిక!
- సామాన్యులకు వైద్యం అందని ద్రాక్ష కావొద్దని గట్టిగా చెప్పిన న్యాయస్థానం..
- ప్రభుత్వ రాయితీలు, తక్కువ ధరల భూములపై నిర్మించిన ప్రైవేట్ ఆసుపత్రులు పేద రోగులకు ఉచిత సేవలు అందించాల్సిందేనని స్పష్టం
- గతంలో ఇచ్చిన తీర్పులను బేఖాతరు చేస్తున్న యాజమాన్యాలపై కోర్టు తీవ్ర అసహనం
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు




## నకిలీ సోషల్ మీడియా అకౌంట్స్‌పై ఉక్కుపాదం

- నీట్ పరీక్షకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు
- కేంద్ర భద్రతా, నిఘా సంస్థలతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం
- పరీక్షను సురక్షితంగా, పటిష్టంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అప్రమత్తతను పెంచాలి
- పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి



## జలమండలిలో అవినీతి జలగలు!

- కుర్చీ వదలరు - అక్కడి నుంచి కదలరు
- హైదరాబాద్ జలమండలిలో అవినీతిపై మరోసారి తీవ్ర చర్చ
- జలమండలిలో ఏ పనికైనా కమీషన్లు
- ప్రాజెక్టుల విభాగంలో రూ.కోట్ల దందా
- జలమండలిలో సంవత్సరాలుగా కొనసాగుతున్న అవినీతి వ్యవస్థపై చర్చ




హైదరాబాద్

హైదరాబాద్ మహానగరానికి తాగునీటిని అందించే జలమండలిలో అవినీతి ఆరోపణలు మళ్లీ తీవ్ర చర్చకు దారితీశాయి. నల్లాల కనెక్షన్ల మంజూరు నుంచి భారీ ప్రాజెక్టుల నిర్మాణాల వరకు అక్రమాలు సాధారణ వ్యవహారంగా మారాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జలమండలి ప్రాజెక్టుల విభాగం జనరల్ మేనేజర్ కుమార్ ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించి భారీ స్థిర, చరాస్తులను గుర్తించడం ఈ వ్యవహారాన్ని మరింత సంచలనంగా - మిగతా3లో



## ఆర్థిక తుపాను రాబోతుంది

- మహనీయుల విగ్రహాల ముందు తలలు వంచడం పెద్ద ఫ్యాషన్‌గా మారింది
- మహనీయులను స్మరించుకుంటున్నామే తప్ప, వారు నమ్మిన సిద్ధాంతాలను సరిగ్గా కాపాడుకోలేకపోతున్నామని రాహుల్ వ్యాఖ్య
- రాబోయే రోజుల్లో రైతులకు ఎరువులు కూడా దొరకని పరిస్థితి రానుంది
- రానున్న కొద్ది నెలల్లో ద్రవ్యోల్బణం ఎక్కడికి చేరుతుందో. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పుధాన్యాలు, బియ్యం ధరలు ఎక్కడికి చేరుతాయో మీరే చూడండి

## అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఫ్యూచర్‌సిటీకి



- హెల్త్ క్లస్టర్ ఫ్యూచర్ సిటీ వచ్చేలా చర్యలు
- ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పరిశ్రమల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- ఫ్యూచర్ సిటీలో భూముల కేటాయింపు, పరిశ్రమల ఏర్పాటుపై చర్చ
- అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్‌సిటీకి తీసుకురావాలని వెల్లడి

హైదరాబాద్

భారత్ ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే నెలలో ఫ్యూచర్ సిటీ ఇండ్రస్టియల్ పార్క్‌లో పరిశ్రమలకు శంకుస్థాపనలు జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని, ఫ్యూచర్ సిటీలో 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని - మిగతా3లో

## సీఏఏ పరిధిలోకి రాని ప్రతి ఒక్కరూ చొరబాటుదారులే

- వారిని దేశం నుంచి పంపించేస్తాం : బంగాల్ సీఎం
- సరిహద్దు కంచె కోసం దీూఖీకు భూమిని అప్పగించిన బంగాల్ సర్కార్
- గత ప్రభుత్వ ఓటు బ్యాంకు రాజకీయాలు వల్ల భూమి బదిలీ నిలిచిపోయింది
- బంగాల్ రాష్ట్రం బంగ్లాదేశ్‌తో సుమారు 2,200 కిలోమీటర్ల మేర అంతర్జాతీయ సరిహద్దును పంచుకుంటోంది



## హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ



- చెరో 50 శాతం చొప్పున ముందుకెళ్లేందుకు కేంద్రం సిద్ధం
- హైదరాబాద్ ప్రాజెక్టులపై కేంద్రమంత్రులు ఖట్టర్, కిషన్ రెడ్డి సమీక్ష
- హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళనపై చర్చ
- మెట్రో విస్తరణకు సూత్రప్రాయ అంగీకారం
- కేంద్ర, రాష్ట్రాలు చెరో సగం ఖర్చుతో ముందుకెళ్లేందుకు సిద్ధం



## ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవద్దు

- అది ప్రజాతీర్పునకు వ్యతిరేకం
- టీవీకేకు సీపీఐ(ఎం) హెచ్చరిక
- తమిళనాట రసవత్తర రాజకీయాలు
- ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవద్దని టీవీకేకు సీపీఐ(ఎం) హెచ్చరిక
- అది ప్రజాతీర్పునకు విరుద్ధమని వ్యాఖ్య

## విద్యారంగ పెట్టుబడులకు ఎఫ్‌ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వండి

- నిర్మలమ్మకు భట్టి రిక్వెస్ట్
- రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్ర ఆర్థిక మంత్రితో భట్టి చర్చ
- ఎస్ఏఎస్‌సీఐ కింద రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- యంగ్ ఇండియా స్కూల్స్ గురించి కేంద్రమంత్రికి వివరణ



హైదరాబాద్

దిల్లీలో పర్యటిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్రమంత్రితో చర్చించారు. ఆపై ఎస్ఏఎస్‌సీఐ కింద రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రాష్ట్రంలోని విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులను వివరించిన భట్టి విక్రమార్క, మానవ వనరుల అభివృద్ధికి రాష్ట్రం చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలిపారు. యంగ్ ఇండియా స్కూల్స్ గురించి కేంద్రమంత్రికి వివరించిన - మిగతా3లో

# ఆర్థిక తుపాను రాబోతుంది

దేశ రాజ్యాంగంపై నిరంతరాయంగా దాడులు జరుగుతున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచే కుట్రలు సాగుతున్నాయని, దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్ రాయ్‌బరేలీలో జరిగిన బహుజన్ స్వాభిమాన్ సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. భారత రాజ్యాంగం అనేది కేవలం ఒక సాధారణ పత్రం కాదని, అది డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు సజీవ రూపమని తెలిపారు. మహనీయులను స్మరించుకుంటున్నామే తప్ప, వారు నమ్మిన సిద్ధాంతాలను సరిగ్గా కాపాడుకోలేకపోతున్నామని చెప్పారు. మహనీయుల విగ్రహాల ముందు తలలు వంచడం పెద్ద ఫ్యాషన్‌గా మారిందని, కానీ అదే మహనీయులు రాసిన రాజ్యాంగంపై, వారు నమ్మిన సిద్ధాంతాలపై దాడులు జరుగుతుంటే మాత్రం అందరూ మౌనంగా ఉంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగంపై ప్రధాని మోదీ రోజు దాడి చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం, దేశంలో కుల గణన చేపట్టకపోవడం ఇందులో భాగమేనన్నారు. దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి అంబానీ, అదానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తల ప్రయోజనాలకే కేంద్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తోందని రాహుల? గాంధీ దుయ్యబట్టారు.



"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశాలకు వెళ్లొద్దు, బంగారం కొనొద్దు, ఎలక్ట్రిక్ వాహనాలు కొనండి అని చెప్తున్నారు. ఆయనే స్వయంగా వేల కోట్ల రూపాయల విలువైన విమానాల్లో విదేశీ పర్యటనలకు వెళ్తున్నారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎరువులు కూడా దొరకని పరిస్థితి రానుంది. ఆర్థిక తుపాను రాబోతుంది. మీరే చూడండి. రానున్న కొద్ది నెలల్లో ద్రవ్యోల్బణం ఎక్కడికి చేరుతుందో. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పుధాన్యాలు, బియ్యం ధరలు ఎక్కడికి చేరుతాయో మీరే చూడండి. ఎన్నికలకు ముందు దేశంలో పెట్రోల్, గ్యాస్ కొరత ఏమీ లేదని ప్రధాని చెప్పారు. పెట్రోల్ ధరలు పెరగవన్నారు. ఈరోజు పెట్రోల్ ధరలు పెరుగుతుంటే అంబానీ మాత్రం భారతదేశం నుంచి విదేశాలకు పెట్రోల్‌ను ఎగుమతి చేస్తున్నారు. అంబానీ రష్యా నుంచి పెట్రోల్‌ను కొనుగోలు చేసి విదేశాల్లో విక్రయిస్తున్నారు. ఆ డబ్బుతోనే ప్రధానికి నిధులు సమకూరుస్తున్నారు."

**'అలా చేయకుండా మెలోనితో కలిసి చాక్లెట్లు తిని వీడియోలు చేశారు'**

మరోవైపు ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనికి ప్రధాని మోదీ మెలోడి చాక్లెట్లు ఇవ్వడంపైనా రాహుల్? స్పందించారు. ప్రజల రక్షణ కోసం చర్యలు తీసుకోవాల్సిన ఆయన, ఇటలీ ప్రధానితో చాక్లెట్లు తిని వీడియోలు తీశారని ఎద్దేవా చేశారు. అమేఠీలో నిర్వహించిన సభలో మాట్లాడిన ఆయన ఈ మేరకు ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. "మనకు చమురు హార్మూజ్ జలసంధి గుండా వస్తుంది కానీ ఇప్పుడు దానిని మూసివేశారు. అయినా, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలకు ముందు చమురు, గ్యాస్, పెట్రోల్ కొరత లేదని, అంతా బాగానే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. గత రెండు నెలలుగా పార్లమెంటులోనూ, ప్రసంగాల్లోనూ ఒక ఆర్థిక తుఫాను రాబోతోందని నేను నెలల తరబడి చెబుతూనే ఉన్నాను. దీని వల్ల రైతులు, కార్మికులు, యువత, సోదరీమణులు తీవ్రంగా నష్టపోబోతున్నారు. ఇలా చెబితే బీజేపీ నాయకులు నన్ను ఎగతాళి చేస్తున్నారు. ప్రజలను రక్షించడానికి, వారికి ఆర్థిక రక్షణ కవచం కోసం నరేంద్ర మోదీ గత మూడు నెలలుగా చర్యలు తీసుకోవాల్సింది. కానీ ఆయన అలా చేయలేదు. దానికి బదులుగా ఆయన ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనితో కలిసి చాక్లెట్లు తిని వీడియోలు చేశారు." అని రాహుల్ గాంధీ అన్నారు.

"ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనిని కలవడానికి వెళ్లే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజలతో ఒక ఆర్థిక తుఫాను రాబోతోందని చెప్పారు. ప్రజలు పెట్రోల్ తక్కువగా వాడాలని, బంగారం కొనవద్దని, తక్కువ ఖర్చు చేయాలని, విదేశాలకు ప్రయాణించడం మానుకోవాలని అన్నారు. కానీ, కేవలం ఒక్క రోజు తర్వాత మోదీ తన జేబులో చాక్లెట్లు పెట్టుకుని రూ. 3,000-4,000 కోట్ల విలువైన విమానం ఎక్కి ఇటలీకి వెళ్లారు. అక్కడ ప్రధానమంత్రికి మెలోని చాక్లెట్ ఇచ్చారు. ఈ దేశ ప్రజలను ఏ విధంగా అపహాస్యం చేస్తున్నారో ఇప్పుడు చూడండి. పెట్రోల్, గ్యాస్ కొరత ఉంది. వ్యాపారాలు, ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుతోంది, రైతులకు ఎరువులు అందడం లేదు, మొత్తం పారిశ్రామిక వ్యవస్థ కుప్పకూలుతుంది. 'పెద్ద నోట్ల రద్దు తర్వాత నల్లధనాన్ని నిర్మూలించకపోతే నన్ను ఉరితీయండి' అని నరేంద్ర మోదీ అన్నారు. మీకు గుర్తుందా? ఆయన చేతులు జోడించి ఏడుస్తూ ఆ మాట అన్నారు. కొవిడ్ సమయంలో లాక్‌డౌన్ విధించారు, కార్మికులు నష్టపోయారు, రైతులు నాశనమయ్యారు. ఇప్పుడు మరోసారి చేతులు జోడించి ఏడ్చే సమయం వస్తోంది." అని రాహుల్ గాంధీ అన్నారు.

# ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవద్దు

తమిళనాట విజయ్ నేతృత్వంలోని టీవీకే సర్కార్‌కు ఆదిలోనే తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. టీవీకే సర్కార్ ఒకవేళ ఏఐఏడీఎంకే మద్దతు స్వీకరించినా లేదా ఆ పార్టీని మంత్రివర్గంలో చేర్చుకున్నా, తాము వెలుపల నుంచి ఇస్తున్న మద్దతును పునఃసమీక్షించుకోవాల్సి ఉంటుందని సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం హెచ్చరించారు. మంగళవారం తిరువారూర్ జిల్లా తిరుతురైపూండిలో విలేకరులతో మాట్లాడిన షణ్ముగం, రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వాన్ని కాపాడటానికి మాత్రమే విజయ్ సర్కార్?కు మద్దతు ఇచ్చామని తెలిపారు. గవర్నర్ పాలన పేరుతో దొడ్డిదారి గుండా బీజేపీ అధికారంలోకి రాకుండా నిరోధించడానికే తాము టీవీకేకు అండగా నిలిచామని పేర్కొన్నారు. "108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకేకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే హక్కు ఉంది. అందుకే బీజేపీ ప్రభుత్వం గవర్నర్ పాలన పేరుతో ఇక్కడ దొడ్డిదారిన పాలన చేయకూడదని మేము భావించాం. తమిళనాట మళ్లీ ఎన్నికలు జరగకూడదనే ఉద్దేశంతోనే మేము విజయ్ సర్కార్?కు మద్దతు ఇచ్చాం" అని అన్నారు.



"తమిళనాడులో ప్రత్యామ్నాయ పరిపాలన అందిస్తామనే వాగ్దానంతో విజయ్ అధికారంలోకి వచ్చారు. కాబట్టి ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఏఐఏడీఎంకే)ను ప్రభుత్వంలో భాగం చేయడం సరికాదు. ప్రజలు ఏఐఏడీఎంకే, డీఎంకే పార్టీలకు ప్రత్యామ్నాయంగా టీవీకేకు ఓటు వేశారు. అలాంటి పార్టీల మద్దతును ఇప్పుడు టీవీకే స్వీకరించడం లేదా వారిని మంత్రివర్గంలో చేర్చుకోవడం అనేది ప్రజా తీర్పునకు, వారి ఆశయానికి పూర్తిగా వ్యతిరేకం." అయితే అధికార పార్టీ ఆ దిశగా అడుగులు వేయదని తాము ఆశిస్తున్నట్లు పి.షణ్ముగం పేర్కొన్నారు. కానీ ఒక వేళ ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవాలనే నిర్ణయమే తీసుకుంటే, తాము ఇస్తున్న మద్దతును సమీక్షించుకోవడానికి వామపక్ష పార్టీలు సిద్ధంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇక ఏఐఏడీఎంకే అంతర్గత పరిణామాలపై స్పందిస్తూ, ఆ పార్టీలో వర్గ పోరాటాలు కొత్తేమీ కాదని అన్నారు. వాటిని ప్రజల సంక్షేమంతో సంబంధం లేని అంతర్గత విషయాలుగా షణ్ముగం అభివర్ణించారు.

ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమిలో భాగంగా సీపీఐ(ఎం), సీపీఎంలు పోటీ చేసి, చెరో రెండేసి స్థానాలను గెలుచుకున్నాయి. మరోవైపు విజయ్ టీవీకే పార్టీ 108 స్థానాల్లో జయకేతనం ఎగురవేసి, అతిపెద్ద పార్టీగా నిలిచింది. అయితే మ్యాజిక్ ఫిగర్?కు 10 స్థానాల దూరంలో నిలిచిపోయారు. దీనితో అక్కడ గవర్నర్ పాలన గానీ, మళ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు గానీ ఉన్నాయనే వార్తలు వచ్చాయి. మరోవైపు డీఎంకే, ఏఐఏడీఎంకేలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనే రూమర్స్ కూడా వచ్చాయి. అయితే డీఎంకే కూటమి నుంచి అనూహ్యంగా కాంగ్రెస్ బయటకు వచ్చి విజయ్?కు మద్దతు ఇచ్చింది. తర్వాత సీపీఐ(ఎం), వీకేసీ, ఐయూఎంఎల్ తదితర పార్టీలు ఆయను మద్దతు ప్రకటించాయి. దీనితో విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఇక ఫ్లోర్ టెస్ట్ సమయానికి ఏఐఏడీఎంకే నుంచి గెలిచిన కొందరు ఎమ్మెల్యేలు కూడా విజయ్?కు సపోర్ట్ చేయడం గమనార్హం.

**వీసీకే, ఐయూఎంఎల్‌కు ఆహ్వానం**

మరోవైపు రాష్ట్రమంత్రివర్గంలో చేరాలని తమిళనాడు ప్రజా పనులు, క్రీడాభివృద్ధి శాఖ మంత్రి అధవ్? అర్జున బుధవారం వీసీకే, ఐయూఎంఎల్? పార్టీలకు ఆహ్వానం పలికారు. ఎలాగైనా అధికారంలోకి రావాలనే లక్ష్యంతో డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు పరస్పరం చేతులు కలిపి, టీవీకే సర్కార్ ఏర్పడకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించాయని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి విజయ్? తన మంత్రివర్గం ఒకే కుటుంబంలా పనిచేయాలని ఆశిస్తున్నారని, వామపక్ష పార్టీలను కూడా తన మంత్రివర్గంలో చేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారని అధవ్ అర్జున పరోక్షంగా సూచించారు.

**మంత్రివర్గంలో చేరికపై ఆలోచిస్తాం!**

మరోవైపు రాష్ట్ర మంత్రి వర్గంలో చేరాలంటూ టీవీకే నేత అధవ్? అర్జున ఇచ్చిన ఆహ్వానంపై, వీసీకే అధ్యక్షుడు థోల్? తిరుమావలవన్ తనదైన రీతిలో? స్పందించారు. "మేము టీవీకే ఆహ్వానాన్ని గౌరవిస్తున్నాం. మేము ప్రస్తుతం డీఎంకే కూటమిలోనే ఉన్నాం. అయితే మా పార్టీ ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగినప్పుడు, చాలా మంది మంత్రివర్గంలో భాగం కావాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మేము పార్టీ కార్యకర్తలతో కూడా చర్చించి, మా నిర్ణయాన్ని ప్రకటిస్తాం" అని అన్నారు.

# నకిలీ సోషల్ మీడియా అకౌంట్స్‌పై ఉక్కుపాదం

రాబోయే నీట్ పునఃపరీక్షను అత్యంత పారదర్శకంగా, సురక్షితంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది.. దీనిలో భాగంగా మంగళవారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. కేంద్ర భద్రతా, నిఘా (ఇంటెలిజెన్స్) ఏజెన్సీల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అత్యున్నత స్థాయి నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పరీక్షను సురక్షితంగా, పటిష్టంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అప్రమత్తతను పెంచాలని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ధర్మేంద్ర ప్రధాన్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ కూడా పాల్గొన్నారు. ముందుగానే లోపాలను గుర్తించి, సకాలంలో నివారణ, సవరణ చర్యలు తీసుకునేందుకు జరుగుతున్న సన్నాహాలను ఈ సమావేశంలో వివరంగా సమీక్షించారు.



నకిలీ సోషల్ మీడియా నెట్‌వర్క్‌లపై నిఘా

ఈ సమావేశంలో భాగంగా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన మెటా (వీమ్ఖ), గూగుల్ (+శీశీస్త్రశ్రీవ), టెలిగ్రామ్ ప్రతినిధులతో కూడా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పోటీ పరీక్షల సమయంలో టెలిగ్రామ్ ఛానళు,, అనామక ఆన్‌లైన్ గ్రూపుల ద్వారా వ్యాపిస్తున్న తప్పుడు సమాచారంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రధాన పరీక్షలకు ముందు ఇలాంటి అనేక ఛానెళ్లు అత్యంత చురుకుగా మారి, నకిలీ ప్రశ్నపత్రాల లీకేజీ ఆరోపణలు, క్లిక్‌బైట్ కంటెంట్, ధృవీకరించని సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులలో భయాందోళనలు, ఆందోళన, గందరగోళాన్ని రేకెత్తిస్తాయని అధికారులు గుర్తించారని తెలిపారు. ఇలాంటి అనేక లింకులు, తప్పుడు సమాచారాన్ని విస్తరింపజేయడానికి రూపొందించిన ఆటోమేటెడ్ బాట్‌లు, నకిలీ గ్రూపులకు వినియోగదారులను మళ్లిస్తున్నాయని వారు స్పష్టం చేశారు.

ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అందించిన సమాచారం ప్రకారం, పరిమిత సంఖ్యలో ఫోన్ నంబర్ల ద్వారా అనేక అనుమానాస్పద ఛానెళ్లు పనిచేస్తున్నాయి. ఇది సమన్వయంతో, వ్యవస్థీకృతంగా జరుగుతున్న కార్యకలాపాలను సూచిస్తోంది.

ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఇలాంటి నెట్‌వర్క్‌లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలకు ముందు తప్పుడు సమాచారం, ప్రచారం, భయాందోళనలను వ్యాప్తి చేసే ఛానెళ్లను ముందుగానే గుర్తించి, బ్లాక్ చేసి, తొలగించాలని ఆయన సూచించారు.

తప్పుడు సమాచారాన్ని వేగంగా అరికట్టడానికి, పరీక్షా వ్యవస్థ సమగ్రతను కాపాడటానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు విద్యా మంత్రిత్వ శాఖ, ఎన్‌టిఎ, చట్ట అమలు సంస్థలతో సమన్వయంతో పనిచేయాలని మంత్రి నొక్కి చెప్పారు.

తప్పుడు కథనాల నుండి విద్యార్థులను కాపాడటం, పరీక్షా ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశమని ధర్మేంద్ర ప్రధాన్ పునరుద్ఘాటించారు.

## సీఏఏ జూబూ పరిధిలోకి రాని ప్రతి ఒక్కరూ చొరబాటుదారులే

భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం బీఎస్‌ఎఫ్‌కు తొలి విడతగా 27 కిలోమీటర్ల భూమిని బదిలీ చేస్తున్నట్లు బంగాల్ సీఎం సువేందు అధికారి తెలిపారు. సరిహద్దు నిర్వహణను బలోపేతం చేసేందుకు బీఎస్‌ఎఫ్‌నకు ఎక్కడ భూమి అవసరమవుతుందో వాటిని అప్పగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బీఎస్‌ఎఫ్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ మీటింగ్‌లో మాట్లాడిన సువేందు అధికారి గత ప్రభుత్వ ఓటు బ్యాంకు రాజకీయాలు వల్ల భూమి బదిలీ నిలిచిపోయిందని ఆరోపించారు. బంగాల్ రాష్ట్రం బంగ్లాదేశ్‌తో సుమారు 2,200 కిలోమీటర్ల మేర అంతర్జాతీయ సరిహద్దును పంచుకుంటోందని, అందులో 1,600 కిలోమీటర్ల మేర మాత్రమే కంచె నిర్మాణం పూర్తయిందని చెప్పారు. మిగిలిన 600 కిలోమీటర్ల సరిహద్దు ప్రాంతం ఇప్పటికీ ఎలాంటి కంచె లేకుండా అలాగే ఉండిపోయిందన్నారు. జాతీయ భద్రతతో ముడిపడి ఉన్న సరిహద్దు మౌలిక సదుపాయాల కల్పనలో కేంద్రానికి మమతా ప్రభుత్వం సహకారం అందించలేదని మండిపడ్డారు. రాష్ట్రంలోకి అక్రమ వలసలు, చొరబాట్లను నిరోధించేందుకు తమ ప్రభుత్వం సరికొత్త, అత్యంత కఠినమైన విధానాన్ని అమలులోకి తెచ్చిందని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్ర పోలీసులు పట్టుకునే చొరబాటుదారులను నేరుగా బీఎస్‌ఎఫ్‌కు అప్పగించే నిబంధనను ఇప్పుడు కచ్చితంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయమై గత ఏడాదే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి లేఖ రాసినప్పటికీ, గత టీఎంసీ ప్రభుత్వం ఈ ముఖ్యమైన నిబంధనను తొక్కేసిందని దుయ్యబట్టారు. పౌరసత్వ సవరణ చట్టం పరిధిలోకి రాని ప్రతి ఒక్కరినీ చొరబాటుదారులుగానే పరిగణిస్తామని, వారిని తిరిగి సొంత దేశాలకు పంపిస్తామని సీఎం సువేందు అధికారి ప్రకటించారు.

## పేదలకు ఉచిత వైద్యం తప్పనిసరి..



ఢిల్లీలో పేదల ఆరోగ్య హక్కును కాపాడటంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది..ప్రభుత్వ రాయితీలు, అనుకూల భూములపై నిర్మించిన ప్రైవేట్ ఆసుపత్రులు పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని సుప్రీం కోర్టు మరోసారి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో విఫలమవుతున్న ఆసుపత్రులపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది..నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ప్రభుత్వం నుంచి తక్కువ ధరకు భూములు పొందిన ఆసుపత్రులు పేద రోగులకు 10% ఇన్‌పేషెంట్ బెడ్స్ , 25% అవుట్‌పేషెంట్ సేవలు పూర్తిగా ఉచితంగా అందించాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇందులో మందులు, పరీక్షలు, శస్త్రచికిత్సలు, హాస్పిటల్ ఛార్జీలు అన్నీ ఉచితంగా ఉండాలని పేర్కొంది.. మురికివాడల సమీపంలో ఆసుపత్రులు నిర్మించుకుని, పేదలకు వైద్యం అందించడంలో వెనకడుగు వేయడం సరికాదని సుప్రీంకోర్టు పేర్కొంది. సామాన్యులకు వైద్యం అందని ద్రాక్ష కావొద్దు అని కోర్టు గట్టిగా చెప్పింది.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సుప్రీం కోర్టు హెచ్చరిక జారీ చేసింది. ఈ తీర్పు దేశవ్యాప్తంగా ఉన్న వందలాది ప్రైవేట్ ఆసుపత్రులపై తీవ్ర ప్రభావం చూపనుంది.

**ఢిల్లీ ఆసుపత్రుల్లో ఏం జరిగిందంటే ?:**

ఢిల్లీలోని ప్రైవేట్ ఆసుపత్రులలో ఆర్థికంగా బలహీన వర్గాల వారికి ఉచిత చికిత్సను అమలు చేయడానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశించింది..గతంలో ధిక్కార నోటీసులు జారీ చేసిన 51 ఆసుపత్రులలో కేవలం 4 మాత్రమే నిబంధనలను పాటిస్తున్నాయని కోర్టు పేర్కొంది.రాయితీతో ప్రభుత్వ భూములపై నిర్మించిన ఢిల్లీలోని ప్రైవేట్ ఆసుపత్రులలో ఆర్థికంగా బలహీన వర్గాల (జుబొా) రోగులకు ఉచిత చికిత్సను అందించాలని ఆదేశించిన తన 2018 తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి, ఒక ప్రామాణిక కార్యాచరణ విధానం (రూబూ) రూపొందించడం కోసం ప్రభుత్వ అధికారులు, భూ యాజమాన్య సంస్థలు ప్రైవేట్ ఆసుపత్రులతో కూడిన ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.గతంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అనేక ఆసుపత్రులు నిబంధనల పాటింపు అఫిడవిట్లను దాఖలు చేయడంలో విఫలమయ్యాయని, బలహీన వర్గాల రోగులకు 10% ఖూణ (ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్ -- ఇక్కడ రోగిని 24 గంటలు లేదా అంతకంటే ఎక్కువ ఆసుపత్రిలో చేర్చుతారు), 25% ్రూణ చికిత్సను ఉచితంగా అందించాలనే నిబంధనను ఉల్లంఘించినట్లు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా జస్టిస్ ఎన్.వి. అంజరియాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనల పాటించడం పై ఒక నివేదికను సిద్ధం చేయడానికి న్యాయస్థానం గతంలో సీనియర్ న్యాయవాది సంజయ్ జైన్ న్యాయవాది నినాద్ లాడ్‌లను అమీసీ క్యూరీలుగా నియమించింది. బలహీన వర్గాల ప్రజలకు (జుబొా) ఉచిత చికిత్స అందించాలన్న న్యాయస్థానం యొక్క 2018 తీర్పును ఉల్లంఘించినందుకు ధిక్కార నోటీసులు జారీ చేయబడిన 51 ఆసుపత్రులతో పాటు, అమికస్ క్యూరీ మే 10, 2026న సుప్రీంకోర్టు కు ఒక నివేదికను సమర్పించారు. ఢిల్లీ అర్బన్ షెల్టర్ ఇంప్రూవ్‌మెంట్ బోర్డ్ , ణణూ అధీకృత కాలనీల వద్ద మురికివాడలు, బస్తీల వద్ద ఆసుపత్రులలో చికిత్స పొందడానికి వెళ్ళే వారి డేటా ఆధారంగా నివేదిక రూపొందించారు.

**సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించిన ఆసుపత్రులు:**

సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆసుపత్రులలో, మాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రైమస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వెంకటేశ్వర్ హాస్పిటల్, విమ్హాన్స్ హాస్పిటల్ మూల్‌చంద్ హాస్పిటల్ అనే ఆరు ఆసుపత్రులు మినహా, మిగిలినవన్నీ నిబంధనల పాటింపు అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. 51 ఆసుపత్రులలో, అమర్ జ్యోతి ఆసుపత్రి, భగవతి ఆసుపత్రి, వేణు ఐ ఇన్‌స్టిట్యూట్, జివోదయ ఆసుపత్రి అనే నాలుగు ఆసుపత్రులు మాత్రమే కోర్టు తీర్పును పాటించినట్లు తేలింది. అమికస్ క్యూరీ నివేదికను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, ఉచిత చికిత్స ఆదేశాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి సమన్వయంతో కూడిన సంస్థాగత చర్య అవసరమని పేర్కొంది..దీనికోసం పలు అధికార వర్గాలు, భాగస్వాములతో ఒక సంయుక్త సమావేశం నిర్వహించాలని ఆదేశించింది.

## అది అసాంఘిక శక్తుల పనే కుట్రపూరితంగానే రైళ్లలో అగ్నిప్రమాదాలు

ఇటీవలి రైళ్లలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలపై రైల్వే శాఖ బుధవారం కీలక ప్రకటన విడుదల చేసింది. కుట్రపూరిత విద్రోహ చర్యల కారణంగానే ఆ ప్రమాదాలు జరిగాయని తెలిపింది. పలు ఘటనల్లో అసాంఘిక శక్తుల ప్రమేయం ఉందని దర్యాప్తులో తేలిందని వెల్లడించింది. మే 19న (మంగళవారం) మధ్యాహ్నం దాదాపు 3.45 గంటలకు బంగాల్‌లోని హౌరా స్టేషన్‌లో ఆగి ఉన్న మిథిలా ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీలో మంటలు చెలరేగిన విషయాన్ని రైల్వేశాఖ గుర్తుచేసింది. వెంటనే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్), ఫోరెన్సిక్ టీమ్స్ తనిఖీలు చేపట్టగా, ఆ బోగీలోని టాయిలెట్‌లో పెట్రోలుతో తడిపిన సగం కాలిన గుడ్డ ముక్క లభించిందని తెలిపింది. మొత్తం రైల్వే సిబ్బంది చురుగ్గా స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చి పెద్ద ప్రమాదాన్ని నివారించారని రైల్వేశాఖ పేర్కొంది. కొంతమంది అసాంఘిక శక్తులు ప్రయాణికుల భద్రతకు ముప్పు కలిగించడానికి, రైల్వే వ్యవస్థలో భయాందోళనలు, గందరగోళాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రాథమిక పరిస్థితులు సూచిస్తున్నాయని రైల్వేశాఖ వెల్లడించింది. ఆర్‌పీఎఫ్, సంబంధిత దర్యాప్తు సంస్థలు ఈ విషయాలన్నింటిపై లోతైన దర్యాప్తు చేస్తున్నాయని చెప్పింది. గత వారం రోజుల వ్యవధిలో రాజస్థాన్‌లోని అమరపుర స్టేషన్ సమీపంలో, మధ్యప్రదేశ్ పరిధిలోని కోట రైల్వే డివిజన్‌లో, బిహార్‌లోని ససారం రైల్వే స్టేషన్‌లో, బంగాల్‌లోని హౌరా స్టేషన్‌లో రైళ్లలో జరిగిన నాలుగు అగ్నిప్రమాద ఘటనలను తాజా ప్రకటనలో రైల్వేశాఖ ప్రస్తావించింది. ఈ సంఘటనలను తాము చాలా తీవ్రంగా పరిగణిస్తున్నామని, ప్రతి ఘటనలోనూ ఆర్‌పీఎఫ్ లోతైన దర్యాప్తును నిర్వహిస్తోందని తెలిపింది. రాజస్థాన్‌లోని అమరపుర స్టేషన్ సమీపంలో రైలుబోగీలోని పరుపు, సామగ్రికి నిప్పు పెట్టినట్లు ఆరోపణలు వచ్చాయని పేర్కొంది. బంగాల్‌లోని హౌరా స్టేషనులో అగ్నిప్రమాదానికి గురైన రైలు బోగీలోని టాయిలెట్ నుంచి పెట్రోలులో తడిపిన వస్త్రాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారని చెప్పింది.

# విద్యారంగ పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం, ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదిత ప్రాజెక్టులకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మినహాయింపు కోరారు.

**కేంద్రానికి కృతజ్ఞతలు**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన డిప్యూటీ సీఎం, తెలంగాణ అభివృద్ధి, విద్యా రంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సహాయం కోరారు. ఎస్ఏఎస్‌సీఐ కింద రూ.5,000 కోట్ల ప్రత్యేక సహాయం, విద్యారంగ పెట్టుబడులకు ఎఫ్?ఆర్?బీఎం మినహాయింపు ఇవ్వాలని విన్నవించారు. సాస్కీ కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా రాష్ట్రాలకు 50 ఏళ్ల వడ్డీ లేని రుణాల రూపంలో అందిస్తున్న సహకారానికి తెలంగాణ ప్రభుత్వం తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు**

2025–26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4, 208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమని కేంద్ర మంత్రికి వివరించారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాల్లో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అయినప్పటికీ 2014 నుంచి 2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థలు (ఎస్?వీపీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందని ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు**

అయినా విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని ప్రస్తావించారు.



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు నిర్మలా సీతారామన్?కి తెలిపారు. జిల్లాల వారీగా కొత్త మెడికల్ కళాశాలలు, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ, విద్యా మౌలిక వసతుల బలోపేతం వంటి కార్యక్రమాలు సామాజిక సమానత్వంతో కూడిన సుస్థిర అభివృద్ధికి దోహదపడతాయని కేంద్రమంత్రికి వివరించారు.

**విద్యారంగ రూపాంతరానికి రూ.30,000 కోట్లు**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ రూపాంతరానికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని ప్రస్తావించారు. ఇందులో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి : కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగుకు కేంద్ర సహకారం కోరారు. కోల్ ఇండియా తరహాలో గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి చూపుతోందని తెలిపారు. గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి చూపుతోందని కిషన్‌రెడ్డికి భట్టి తెలిపారు. కొయ్యగూడెం బ్లాక్–3 కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్–2 మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు.

# అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఫ్యూచర్‌సిటీకి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి ఆదేశించారు. హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఫ్యూచర్ సిటీలో భూముల కేటాయింపు, పరిశ్రమల ఏర్పాటుపై మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. నెట్ జీరో సిటీ తరహాలో డిజైన్లు ఉండాలని రాజీపడవద్దని సీఎం స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతే భూములు కేటాయించాలని వెల్లడించారు. అంతర్జాతీయస్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీసెస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించనున్నట్లు సీఎం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ఫ్యూచర్ సిటీ వచ్చేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రధాని నరేంద్ర మోదీని కలిసి కోరుతామని తెలిపారు.

**ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలి**

జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమలకు శంకుస్థాపన జరిగేలా చూడాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భూములు కేటాయించిన వెంటనే నిర్మాణాలు మొదలు పెట్టాలనే నిబంధన విధించాలని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణ కోసం ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్ సైట్, ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు.

**1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు**

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థని రూపొందించాలన్న రేవంత్ రెడ్డి గ్రూప్–1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు చెప్పారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని, నీటి అవసరాల కోసం ఎస్‌టీపీలను వినియోగించాలని సూచించారు. జీసీసీలు, డేటా సెంటర్ల కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రహదారుల సమీపంలోని ప్రభుత్వ భూములు గుర్తించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ద్వితీయ శ్రేణి నగరాల్లో గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల ఏర్పాటు కోసం పాలసీ రూపొందించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ 3 నెలల్లో టీ–ఫైబర్‌కు కనెక్ట్ కావాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ

హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణకు ముందడుగు పడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం చొప్పున ఖర్చు చేసే ప్రాతిపదికన ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం సహకరిస్తుందని, అమృత్ 2.ా పథకం కింద రూ.3 వేల 975 కోట్లతో 39 ఎస్‌టీపీలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో హైదరాబాద్‌లో ప్రజా రవాణా, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల ప్రాజెక్టులపై సమీక్షించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

**కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు**

హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలపై ఢిల్లీలో కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, కిషన్‌రెడ్డి సమీక్షించారు. సమావేశ వివరాలను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్? అండ్ టీ సంస్థ నుంచి మెట్రో రైల్‌ను ఇటీవలే టేకోవర్ చేసుకుంది. ఈ నేపథ్యంలో రెండో దశ పనులకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్? (డీపీఆర్), ఇతర సాంకేతిక వివరాలు అందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తెలిపారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం చొప్పున ఖర్చు చేసే ప్రాతిపదికన ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 162 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించిందని, సానుకూలంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని మనోహర్‌లాల్ ఖట్టర్ వెల్లడించారు.

**కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం**

హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనపైనా సమావేశంలో చర్చించారు. అమృత్ 2.ా పథకంలో భాగంగా మూసీ నదిలో కలుస్తున్న మురుగు నీటిని శుద్ధి చేసేందుకు మొత్తం 39 సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను (ఎస్‌టీపీ)లను మంజూరు చేశామని, ఈ ప్రాజెక్టు కోసం రూ.3 వేల 975 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఖట్టర్ చెప్పారు. 39 ఎస్?టీపీల ద్వారా రోజుకు 972 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసే సామర్థ్యం వస్తుందన్నారు. శుద్ధి చేయని మురికి నీరు నేరుగా మూసీ నదిలో కలవకుండా ఎస్?టీపీలతో నిరోధించవచ్చన్నారు. మూసీ నది పరిరక్షణతో పాటు నగర పారిశుద్ధ్య మెరుగుదలకు ఇది ఎంతో దోహదం చేస్తుందని ఖట్టర్ తెలిపారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని అన్నారు. హైదరాబాద్ ప్రజల తరఫున కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌కు కృతజ్ఞతలు తెలిపినట్లు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# జలమండలిలో అవినీతి జలగలు!

-మొదటిపేజీ తరువాయి

మార్చింది. ఈ ఘటనతో జలమండలిలో సంవత్సరాలుగా కొనసాగుతున్న అవినీతి వ్యవస్థపై మరోసారి చర్చ మొదలైంది.

**కుర్చీ వదలరు**

జల మండలిలో నిర్మాణాలు, అభివృద్ధి పనులన్నింటినీ పర్యవేక్షించే ప్రత్యేక ప్రాజెక్టుల విభాగం ఉంది. ఈ విభాగంలో ఒకసారి పోస్టింగ్ వచ్చిన అధికారులు పదవీ విరమణ వరకు అక్కడే కొనసాగడం సాధారణంగా మారిందని ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. మేనేజర్‌గా చేరిన అధికారులు ఉన్నత పదవులకు ఎదిగినా, అదే విభాగంలో కొనసాగుతుండటం అనుమానాలకు తావిస్తోంది. ఒకేచోట చాలా కాలం పని చేయడం వల్ల వ్యవస్థలో పారదర్శకత తగ్గి, అవినీతికి అవకాశాలు పెరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రాజెక్టుల్లో అంచనాల పెంపు ఆరోపణలు**

జలమండలిలో ప్రతి సంవత్సరం రూ.వందల కోట్ల విలువైన నిర్మాణాలు, అభివృద్ధి పనులు జరుగుతుంటాయి. ఈ పనుల్లో అంచనాలను కృత్రిమంగా పెంచడం, అత్యవసర పనుల పేరిట ఒకే పనులను పలుమార్లు చూపించడం, పనులు చేయకుండానే బిల్లులు చెల్లించడం వంటి ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. భారీ ప్రాజెక్టుల్లో పనుల నాణ్యత కంటే కాంట్రాక్టుల విలువపై ఎక్కువ దృష్టి పెడుతున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఫలితంగా ప్రజా ధనం దుర్వినియోగమవుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎస్టీపీ నిర్మాణాల్లో ప్రశ్నలు**

హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం మురుగు నీటి శుద్ధి కేంద్రాలైన ఎస్టీపీల నిర్మాణం విస్తృతంగా కొనసాగుతోంది. ఈ పనులను పర్యవేక్షించే బాధ్యత ప్రాజెక్టుల విభాగంపై ఉంది. ఇటీవల ఏసీబీకి చిక్కిన జీఎం కుమార్ కూడా అనేక ఎస్టీపీ పనులను పర్యవేక్షించినట్లు సమాచారం. దీంతో ఈ నిర్మాణాల నిర్వహణ, ఖర్చుల అంచనాలు, కాంట్రాక్టుల కేటాయింపులపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.




**ఓఅండ్ఎం విభాగంలోనూ అవినీతి ఆరోపణలు**

ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ విభాగంలో కూడా అవినీతి ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇంటి నీటి కనెక్షన్ల నుంచి కమర్షియల్ కనెక్షన్ల వరకు డబ్బులు చెల్లించకపోతే పనులు ముందుకు కదలవని బాధితులు ఆరోపిస్తున్నారు. అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలకు అవసరమైన ఫీజుబిలిటీ ధ్రువపత్రాల కోసం భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. డబ్బులు చెల్లించని దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**పారదర్శకతపై పెరుగుతున్న ప్రశ్నలు :** జలమండలి వంటి ప్రజలకు అత్యవసర సేవలు అందించే సంస్థలో అవినీతి ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. నీటి సరఫరా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలంటే పారదర్శకత, అధికారుల బదిలీ విధానంలో మార్పులు, కఠిన పర్యవేక్షణ అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. తాజా ఏసీబీ దాడులతో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయా అనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది.

# అమెరికాలో కిలో మామిడి రూ.1900

**హైదరాబాద్ :** మధ్య ఆసియా ప్రాంతంలో యుద్ధం కారణంగా భారత్ పై ప్రభావం పడుతోంది. ఈ తరుణంలో డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ పడిపోతుంది. దీంతో అమెరికాలోని కొన్ని వస్తువుల సేవలు భారతీయులకు ప్రియంగా మారాయి. కానీ ఈ సమయంలో భారత జాతీయ పండు అమెరికాలో సంచనలం సృష్టిస్తోంది. అక్కడివారు మామిడి పండ్లకు పడిపోయి ఎగబడి కొంటున్నారు. దీంతో భారత్ లోని మామిడి పండ్లు అమెరికాలో కిలో రూ. 1900 తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో కిలో మామిడికి రూ. 100 నుంచి రూ.200 ఉండగా.. అమెరికాలో డిమాండ్ ఎందుకు పెరిగింది? పూర్తి వివరాలు మీకోసం..భారతీయుల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న మామిడి పండ్లు ఇప్పుడు అమెరికా మార్కెట్‌లో కొత్త చరిత్ర సృష్టిస్తున్నాయి. ఒకప్పుడు అమెరికాలోని కొన్ని భారతీయ కిరాణా దుకాణాల్లో మాత్రమే కనిపించిన భారత మామిడిపండ్లు, ఇప్పుడు ప్రపంచ ప్రఖ్యాత రిటైల్ చైన్ స్టోర్లలో కూడా అందుబాటులోకి రావడం విశేషం. ముఖ్యంగా అమెరికాలో అతిపెద్ద హోల్‌సేల్ రిటైల్ సంస్థలలో ఒకటైన కాస్టోకు స్టోర్లలో భారత మామిడిపండ్లు విక్రయించడం భారత వ్యవసాయ రంగానికి పెద్ద గుర్తింపుగా భావిస్తున్నారు.అమెరికా మార్కెట్‌లో భారత మామిడిపండ్లకు పెరుగుతున్న డిమాండ్ చూస్తే ఆశ్చర్యం కలగక మానదు. ముఖ్యంగా గుజరాత్‌కు చెందిన ప్రసిద్ధ కేసర్ మామిడిపండ్లు అక్కడ భారీ ధరలకు అమ్ముడవుతున్నాయి. కాస్ట్‌కో వెబ్‌సైట్‌లో ఒక కిలో కేసర్ మామిడి ధర సుమారు 20 డాలర్లుగా నమోదైంది. అంటే భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.1,900కు పైగా అవుతుంది. భారత్‌లో సాధారణంగా రూ. 100 నుంచి రూ. 200 వరకు అందుబాటులో ఉండే మామిడి పండ్లు విదేశాల్లో విలాసవంతమైన ఫలాలుగా మారిపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఈ విజయానికి వెనుక భారత దౌత్యపరమైన ప్రయత్నాలు కూడా కీలక పాత్ర పోషించాయి. అమెరికాలోని సియాటిల్‌లో భారత కాన్సుల్ జనరల్‌గా పనిచేస్తున్న ప్రకాష్ గుప్తా భారత మామిడిపండ్లను ప్రధాన అమెరికన్ రిటైల్ మార్కెట్లలో ప్రవేశపెట్టేందుకు ప్రత్యేక కృషి చేసినట్లు వెల్లడించారు. ఆయన దీనిని 'మామిడి దౌత్యం'గా అభివర్ణించడం ఆసక్తికరంగా మారింది. భారతీయ ఉత్పత్తులకు అమెరికన్వినియోగదారుల్లో విశ్వాసం పెంచేందుకు ఏడాది కాలంగా నిరంతర ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు.భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద మామిడి ఉత్పత్తిదారుగా కొనసాగుతోంది. ప్రపంచ మొత్తం మామిడి ఉత్పత్తిలో దాదాపు 45 నుంచి 50 శాతం వరకు భారత్ నుంచే వస్తుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. మహారాష్ట్రలో పండే అల్ఫోన్సో, గుజరాత్



కేసర్, ఆంధ్రప్రదేశ్ బంగినపల్లి, ఉత్తరప్రదేశ్ దసరి, లంగ్రా వంటి రకాల మామిడిపండ్లు అంతర్జాతీయ మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించాయి. రుచి, సువాసన, తీపి కారణంగా భారత మామిడి పండ్లకు విదేశాల్లో భారీ ఆదరణ లభిస్తోంది.అమెరికాకు మామిడిపండ్ల ఎగుమతి అంత సులభమైన ప్రక్రియ కాదు. అక్కడి ఆహార భద్రతా ప్రమాణాలు చాలా కఠినంగా ఉంటాయి. పండ్లను ప్రత్యేక హాట్ వాటర్ ట్రీట్‌మెంట్, రేడియేషన్ ప్రాసెసింగ్ వంటి విధానాల ద్వారా శుద్ధి చేసిన తర్వాతే ఎగుమతికి అనుమతి ఇస్తారు. అలాగే పండ్లు చెడిపోకుండా కోల్డ్ చైన్ వ్యవస్థ ద్వారా వేగంగా రవాణా చేయాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియ ఖర్చుతో కూడుకున్నదే అయినా, పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఎగుమతిదారులు ముందుకు వస్తున్నారు.

## సంపాదకీయం

# మారుతోన్న బెంగాల్

భారత సరిహద్దులో అత్యంత కీలకమైన చికెన్ నెక్ కేంద్రం చేతుల్లోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేసే కీలకమైన 'చికెన్ నెక్' (సిలిగురి కారిడార్) ప్రాంతంపై కేంద్ర ఏజెన్సీల నియంత్రణ పెరిగే ముఖ్యమైన అభివృద్ధి చోటు చేసుకుంది. ఈ ప్రాంతంలోని సుమారు 120 ఎకరాల భూమి, జాతీయ రహదారి మార్గాలను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీ ఎస్ ఎఫ్)కు అప్పగించాలని సువేందు అధికారి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో 22 కి.మీ. పొడవైన ఈ సంవేదనాత్మక ప్రాంతంపై కేంద్రం పట్టు మరింత బలపడనుంది. చికెన్ నెక్ అనేది భౌగోళికంగా చాలా సన్నటి, వ్యూహాత్మకంగా అత్యంత ముఖ్యమైన కారిడార్. ఇది పశ్చిమ బెంగాల్‌ను అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, త్రిపుర వంటి ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాంతం ఈశాన్య భారత అభివృద్ధికి 'జీవనాడి'లాంటిది. బంగ్లాదేశ్ సరిహద్దుతో పొరుగున ఉన్నందున, ఇక్కడ భద్రతా సవాళ్లు ఎక్కువ. సరిహద్దు అతిక్రమణలు, చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, ఇతర అనుచిత కార్యకలాపాలకు ఈ ప్రాంతం లక్ష్యంగా మారే అవకాశం ఉంది. తాజా నిర్ణయం ద్వారా భద్రతా దృక్పథం మార్చాలని అధికారులు భావిస్తున్నారు. స్థానిక అంతరాయాలు తగ్గి, భద్రతా బలగాలకు స్వేచ్ఛగా కదలికలు సాధ్యమవుతాయి. బంగ్లాదేశ్ నుంచి వచ్చే సంభావ్య బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చు. ఈ చర్య దేశ భద్రతా దృక్పథంలో భాగంగా చూడాలి. ఇటీవలి కాలంలో సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారఅరాచకం నుంచి మొదలు పెడితే అన్యాయం వరకు.. అక్రమం నుంచి మొదలుపెడితే దుర్మార్గం వరకు.. దౌర్జన్యం నుంచి మొదలుపెడితే హింస వరకు.. ఇలా ఎన్ని పదాలుంటే అన్ని పదాలు.. వెస్ట్ బెంగాల్లో మమతా పరిపాలనకు సరిపోవు. గుండా రాజ్ దర్జాగా సాగింది. రక్తపాతం అడ్డు లేకుండా నడిచింది. 15 సంవత్సరాలు పాటు వెస్ట్ బెంగాల్ రావణకాష్టం లాగా రగిలిపోయింది. 15 సంవత్సరాలుగా అడ్డుకుంటూనే ఉంది.. జాతి ప్రయోజనాలు ఆమెకు అవసరం లేదు. దేశ ప్రయోజనాలు అవసరం లేదు. ఆమెకు కావాల్సింది ఓటు బ్యాంకు రాజకీయాలు. తన అధికారం కోసం.. ఆ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం ఏకంగా దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టింది. చివరికి 15 సంవత్సరాల పాటు దేశ భద్రతతో ఆడుకుంది. చివరికి పాపం పండి ఓడిపోయింది. 15 సంవత్సరాల పరిపాలన కాలంలో వెస్ట్ బెంగాల్లో మమత బెనర్జీ సృష్టించిన అరాచకాలు మామూలువి కావు. చివరికి తన అధికారాన్ని పదిలం చేసుకోవడానికి బంగ్లాదేశ్ మంచి వచ్చిన వారికి ఓటు హక్కు.. ఆధార్ కార్డు వంటి సదుపాయాలు కల్పించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఒక మతం వారికి విపరీతమైన ప్రయారిటీ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో బెంగాల్ రాష్ట్రం పూర్తిగా అదుపు తప్పిపోయింది. కేంద్రం పాటు లేకుండా పోయింది. దేశ భద్రతపరంగా అత్యంత సున్నితమైన ఈ రాష్ట్రంలో అక్రమ చొర బాట్లు నిత్యం జరగడం మొదలుపెట్టాయి. చివరికి మమత ఆగడాలు తట్టుకోలేక అక్కడి ప్రజలు ఇటీవల ఎన్నికల్లో బిజెపికి అధికారాన్ని కట్టబెట్టారు. ఫలితంగా అక్కడ విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బెంగాల్ రాష్ట్రంలో చికెన్ నెక్ రహదారి అత్యంత ముఖ్యమైనది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాలకు ఇది సరిహద్దుగా ఉంది. ఈ రహదారి పొడవు 122 కిలోమీటర్లు ఉంటుంది. 22 కిలోమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని భద్రతను ఇకపై బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ చూసుకుంటుంది.. ఈ కారిడార్ చుట్టూ బిఎస్ఎఫ్ కంచె నిర్మిస్తుంది. దీనివల్ల సరిహద్దు దేశాల నుంచి చొరబాట్లు రాకుండా ఉంటాయి.. కేవలం చైనా, భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మాత్రమే కాకుండా.. మనదేశంలో ఉన్న ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ పెంచడంలో చికెన్ నెక్ రహదారి అత్యంత కీలకం.. ఈ రహదారికి సంబంధించిన 120 ఎకరాలను వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి సుబేందు అధికారి బిఎస్ఎఫ్ కు అప్పగించారు. 15 సంవత్సరాల పాటు ఇలా ఇవ్వకుండా మమతా బెనర్జీ కేంద్రాన్ని ఇబ్బంది పెట్టింది. సుబేందు మాత్రం కేవలం 15 నిమిషాల్లోనే దీనిని బిఎస్ఎఫ్ కు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కారిడార్ పరిధిలో ఉన్న ఏడు ప్రాంతాలలో రోడ్లను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అత్యంత ఆధునిక పద్ధతిలో నిర్మిస్తుంది. ఈ ప్రాంతంలో వర్షాలు పడటం వల్ల కొండ చరియలు విరిగిపడేవి. దీంతో ఈశాన్య రాష్ట్రాలకు రాకపోకలు అంతగా ఉండేవి కాదు. ఈ రహదారిని అప్పగించాలని కేంద్రం అనేక సందర్భాలలో విజ్ఞప్తి చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. మమత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. చివరికి ప్రజలకు ఆగ్రహం కలిగి. మమత పరిపాలనకు ఎండ్ కార్డు పడింది. అయితే ఇక్కడే ఆమె అక్రమ పరిపాలనకు సంబంధించిన ఒక్కొక్క అంశాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత బెంగాల్ రాష్ట్రంలో టిఎంసి కార్యాలయాలు మూతపడ్డాయి. మొన్నటిదాకా ఒక వెలుగు వెలిగిన ఆ కార్యాలయాలు ఇప్పుడు అమావాస్య చీకటిని తలపిస్తున్నాయి. ఇటీవల కోల్కతా నగరంలోని బిధాన్ నగర్ పరిధిలోని డివిజన్ కార్యాలయాన్ని తెరిచారు. అందులో కుప్పలుగా ఆధార్ కార్డులు బయటపడ్డాయి. అవన్నీ కూడా పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సి ఉంది. వాటిని అందకుండా టీఎంసీ కార్యకర్తలు తమ వద్ద ఉంచుకున్నారు. ఆ ఆధార్ కార్డులు మొత్తం బిజెపి కార్యకర్తలవి. పశ్చిమ బెంగాల్లో ఎలక్షన్ కమిషన్ సర్ అనే విధానాన్ని అవలంబించింది. అందులో ఆధార్ కార్డును కూడా స్వీకరించింది. ఆధార్ కార్డును అందకుండా చేసి బిజెపి కార్యకర్తల ఓట్లను దూరం చేయాలని మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తలు భావించారు. ఎన్నికల్లో బిజెపి అధికారం సాధించిన తర్వాత.. తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్పడిన అన్యాయం వెలుగులోకి వచ్చింది. అయితే ఇది కేవలం ఒక వార్డు పరిధిలోనే కాకుండా.. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితి ఉందని అక్కడి బిజెపి నాయకులు చెబుతున్నారు. ఆధార్ కార్డులను దగ్గర పెట్టుకొని బిజెపి కి ఓట్లు పడకుండా చేసేందుకు టీఎంసీ కార్యకర్తలు అనేక రకాలుగా అక్రమాలకు పాల్పడ్డారు. చివరికి పోస్టల్ శాఖను కూడా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఆధార్ కార్డులను అందకుండా చేశారు.. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తల దుర్మార్గాలు సాగలేదు. చివరికి ప్రజాస్వామ్యంలో అణిచివేతకు అవకాశం లేదని బెంగాల్ ప్రజలు తీర్పు చెప్పాచివరికి బెంగాల్ రాష్ట్రంలో ఇప్పుడు ప్రభుత్వం మారడంతో చికెన్ నెక్ రహదారి బిఎస్ఎఫ్ ఆధీనంలోకి వచ్చేసింది. తద్వారా ఇక్కడ కంచె నిర్మాణం వేగవంతం కానుంది. అంతేకాదు ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ మరింత పెరుగుతుంది.

# 'కాకతీయ' పార్క్‌పై అసత్య ప్రచారం




తెలంగాణ నేల నల్లరేగడి మట్టికి, నాణ్యమైన పత్తి సాగుకు దశాబ్దాల చరిత్ర ఉన్నది. ఒకప్పుడు వరంగల్ నగరం వస్త్ర పరిశ్రమకు నిలయంగా ఉండేది. 1934లో ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ స్థాపించిన ఆజంజాహి మిల్లు దాదాపు 10 వేల మందికి ఉపాధినిస్తూ దక్షిణ భారతదేశంలోనే వస్త్ర ఉత్పత్తికి కేంద్రంగా విరాజిల్లింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో జరిగిన నిరంతర నిర్లక్ష్యం వల్ల 1990లో ఈ మిల్లును మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల వేలాది మంది కార్మికులు జీవనోపాధిని కోల్పోయి, పొట్ట చేతపట్టుకొని సూరత్, భివాండి వంటి సుదూర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చింది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో వలస కార్మికులు కీలక పాత్ర పోషించారు. తెలంగాణ సమాచారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టును 1327 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. 2017 అక్టోబర్ 22న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు శంకుస్థాపన జరిగింది. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన టీ–ట్యాప్ (తెలంగాణ టెక్స్‌టైల్ అండ్ అప్పరల్ పాలసీ–2017) ద్వారా మూలధనం, విద్యుత్తు రాయితీ, ఎస్‌జీఎస్ రీయింబర్స్‌మెంట్ వంటి అనేక ప్రోత్సాహకాలు అందించడం వల్ల అంతర్జాతీయ పెట్టుబడిదారులు వరంగల్ వైపు మొగ్గు చూపారు. ఈ పార్క్ ద్వారా దాదాపు రూ.11,586 పెట్టుబడి సామర్థ్యంతో దాదాపు 1.13 లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటయింది. ఇప్పటికే కిటెక్స్ (రూ.1,791.7 కోట్లు), యంగ్‌వన్ (రూ.1,131.6 కోట్లు), గణేశ ఎకోస్పియర్ (రూ.1,009 కోట్లు) వంటి 22 దేశీయ, అంతర్జాతీయ సంస్థలు భారీగా పెట్టుబడులు పెట్టాయి. తెలంగాణ టెక్స్‌టైల్ పాలసీ స్ఫూర్తితో కేంద్రం 2021లో ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్ అండ్ అప్పరల్–పీఎం మిత్రా) పథకాన్ని ప్రారంభించి, దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల నుంచి వచ్చిన 18 ప్రతిపాదనలతో ఏడింటిని ఎంపిక చేసింది. వాటిలో ఒకటి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్.

తెలంగాణపై కేంద్రం పక్షపాత, వివక్ష ధోరణి చూపింది. పీఎం మిత్రా పథకం కింద ప్రాజెక్టులను గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ అని రెండుగా విభజించారు. గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులకు రూ.500 కోట్లు, బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టుకు రూ.200 కోట్లు పీఎం మిత్రా పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. కేఎంటీపీ 2017లోనే ప్రారంభమైనందున దీనిని బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా పరిగణించి కేవలం రూ.200 కోట్ల సాయాన్ని మాత్రమే ప్రకటించారు. ఇందులో కూడా విడుదల చేసింది కేవలం రూ.30 కోట్లు మాత్రమే. పీఎం మిత్రా పథకానికి కొనసాగింపుగా టెక్స్‌టైల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్–టీసీడీపీ తీసుకువచ్చారు. టీసీడీపీ కింద గుజరాత్‌కు 13 ప్రాజెక్టులకు రూ.432 కోట్లు కేటాయించగా, తెలంగాణకు కేవలం 2 ప్రాజెక్టులకు గాను రూ.46 కోట్లు విదిల్చారు.

కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను బీజేపీ ఖాతాలో వేసుకుంటూ, కేంద్ర ప్రభుత్వ చొరవగా తప్పుడు ప్రచారం చేస్తున్నది. ఏండ్ల క్రితమే ప్రారంభమ, కిటెక్స్ వంటి సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్న ఈ పార్క్‌ను 2026లో మళ్లీ ప్రారంభించడానికి ప్రధాని మోదీ రావడంలో రాజకీయ ప్రయోజనాలు తప్ప అభివృద్ధి ఆలోచన కనిపించడంలేదు. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి కేవలం ప్రచారంపై ఉన్న శ్రద్ధ క్షేత్రస్థాయిలో ఉన్న పత్తి రైతులపై లేకపోవడం ఆందోళనకరం. దేశంలో పత్తి దిగుమతులు 2019–20లో రూ.3,588 కోట్ల నుంచి 2024–25 నాటికి రూ.7,830 కోట్లకు భారీగా పెరిగాయి. విదేశాల నుంచి దిగుమతులను ప్రోత్సహిస్తున్న కేంద్రం, స్వదేశీ రైతుల నుంచి కనీసం 33 శాతం కూడా కొనుగోలు చేయడంలేదు. భారతీయ రైతుల నుంచి పత్తిని సేకరించడంలో కేంద్రం విఫలమవుతున్నది. ఫలితంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారు.

కాకతీయ పార్క్ టెక్స్‌టైల్ అనేది తెలంగాణ రాష్ట్ర దార్శనికత, స్వయంకృషికి నిదర్శనం. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కష్టపడి నిర్మించిన పార్క్ ఇప్పటికే ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నది. కానీ ఈ ప్రాజెక్టును కేంద్రం, బీజేపీ నేతలు తామే సాధించినట్టుగా చెప్పుకోవడం విడ్డూరం. ఢిల్లీ పెద్దల భజన మానుకొని, తెలంగాణకు రావాల్సిన నిధులను తీసుకురావడంపై తెలంగాణ బీజేపీ నేతలు దృష్టి పెట్టాలి. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, దిగుమతులను తగ్గించినప్పుడే వస్త్ర రంగం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. కేవలం ప్రచారం కోసం చేసే ప్రారంభోత్సవాలు సరికాదు. ఇలాంటి ధోరణితో సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది.

# పాలకుల విలాసాలకు నిధులెక్కడివో?




'విదేశాలకు వెళ్లి వీళ్లు టాయిలెట్లు కడిగి సంపాదిస్తారు. ఇంగ్లిష్‌లో మాట్లాడుతూ పోజులు కొడతారు' విదేశాల్లో ఐటీ కంపెనీల్లో పనిచేస్తూ మన దేశానికి విదేశీ మారకద్రవ్యం పంపిస్తున్న యువతను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఇవి. క్రూడ్ ఆయిల్ ధర రెట్టింపై ప్రపంచ దేశాలు అతలాకుతలం అవుతున్న తరుణంలో మన దేశాన్ని కాపాడుతున్నది ఆ యువత పంపే నిధులే. వారు పంపే నిధులే లేకపోయి ఉంటే అమెరికా–ఇజ్రాయిల్–ఇరాన్ యుద్ధంతో క్రూడ్ ఆయిల్ ధరలు రెట్టింపు అయినప్పుడు మన దేశం మిగిలిన దేశాల కన్నా ఎక్కువ గడ్డు పరిస్థితి ఎదుర్కొని ఉండేది. క్రూడ్ ఆయిల్‌కు మనం చెల్లించే విదేశీ మారకద్రవ్యం కంటే విదేశాల నుంచి మనవాళ్లు పంపే కరెన్సీ విలువ చాలా ఎక్కువ. బీఆర్ఎస్ పాలనలో ఐటీ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ తెలంగాణ ఐటీ రంగంలో గణనీయమైన ప్రభావం చూపించారు. రాష్ట్రానికి ప్రపంచ స్థాయి ఐటీ కంపెనీలను తీసుకువచ్చారు. ఆయనకు విషయ పరిజ్ఞానం ఉన్నది. విద్యావంతుల, ఐటీ జనరేషన్ అభిమానాన్ని ఎంతో సంపాదించారు. వివిధ భాషల్లో అనర్గళంగా మాట్లాడతారు. అదే సమయంలో ముఖ్యమంత్రికి ప్రత్యర్థులను బూతులు తిట్టడంలో నైపుణ్యం తప్ప ఇంగ్లిష్, తెలుగు భాషల్లో నైపుణ్యం లేనే లేదు. విషయ పరిజ్ఞానం అసలే లేదు. దాంతో ఎదుటివారిని చిన్నచూపు చూడాలనే ఉద్దేశంతో ఇంగ్లిష్‌లో మాట్లాడుతారు. విదేశాల్లో టాయిలెట్లు కడిగి సంపాదిస్తారని నోటికి వచ్చినట్టు మాట్లాడటం ద్వారా ఎదుటివారి ప్రతిభను తగ్గించామని ఆయన అనుకుంటారు. కానీ అలాంటి మాటల ద్వారా తనను తానే మరింత చులకన, తక్కువ చేసుకుంటున్నారు. అమెరికా–ఇరాన్ యుద్ధం తరువాత క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగి ప్రపంచంలో అనేక దేశాలు అతలాకుతలం అవుతున్నాయి. యుద్ధం ఒకటి రెండు వారాల్లో ఆగిపోతుందని అంతా అనుకున్నారు. అయితే, ఆగే సూచనలు ఏకోశానా కనిపించటం లేదు. హైదరాబాద్‌లో ఇటీవల బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాన మంత్రి మోదీ పొదుపు సూత్రాలు ప్రజలకు సూచించారు. పెట్రోల్, డీజిల్ పొదుపుగా వాడాలని, ఏడాది పాటు బంగారం కొనవద్దని సూచించారు. అయితే, మన విదేశీ మారకద్రవ్యాన్ని మింగేసే వాటిలో ఈ రెండే ప్రధానమైనవి. వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు 'బంగారం కొనవద్దని చెప్పడానికి నువ్వెవరు' అంటూ ప్రధాని మీద వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వారికి మార్గదర్శకం చేసే నాయకునికే విదేశీ మారకద్రవ్యం గురించి అవగాహన లేదు. టాయిలెట్లు కడిగేవారంటూ దేశాన్ని ఆర్థికంగా ఆదుకుంటున్న వారిని చిన్నచూపు చూస్తే..బూతులతోనే రాజకీయంగా ఎదగవచ్చునని నమ్మేవాళ్లు అంతకన్నా ఏంమాట్లాడుతారు?

యుద్ధానికి ముందు క్రూడ్ ఆయిల్ 60 డాలర్లకు బ్యారెల్ ఉంటే..యుద్ధం మొదలయ్యాక ఇప్పుడు 100 నుంచి 115 డాలర్ల మధ్య ఊగిసలాడుతున్నది. అంటే దాదాపు రెట్టింపు ధర అయింది. ఇదే ధర, ఇవే పరిస్థితులు ఇంకొన్నాళ్లు కొనసాగితే మన దేశం కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయంగా కనిపిస్తున్నది. మన దేశం దాదాపు 88 శాతం క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నది. 2026 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలోనే క్రూడ్ ఆయిల్ దిగుమతి బిల్లు 134.7 బిలియన్ డా లర్లు. బంగారం దిగుమతి విలువ 72 బిలియన్ డాలర్లు. ఈ రెండింటికే 216 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్యం వ్యయం అవుతున్నది. ప్రపంచంలో దాదాపు అన్ని దేశాల్లో భారతీయులు ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగం ద్వారా వారు పంపే నిధులను చూస్తే ప్రపంచంలో అతి పెద్ద రెమిటెన్స్ గ్రహీత మన దేశమే. 2024లో 118.7 బిలియన్ డాలర్లు 2025లో 135.4 బిలియన్ డాలర్లు పంపారు. మన జీడీపీలో ఇది 3.5 శాతం. ఈ నిధుల్లో అమెరికా నుంచి 27 శాతం (వైట్ కాలర్ ఉద్యోగాలు), యూఏఈ నుంచి 19 శాతం వస్తుంటే..కెనడా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌తో పాటు అనేక దేశాల నుంచి మిగిలిన నిధులు వస్తున్నాయి. 2026లో మన క్రూడ్ ఆయిల్ దిగుమతి బిల్లు 134.7 బిలియన్ డాలర్లు. అయితే మన ఉద్యోగులు విదేశాల నుంచి 2025లో పంపిన నిధులు 135.4 బిలియన్ డాలర్లు. అంటే మన క్రూడ్ ఆయిల్ బిల్లు ఎంతో.. విదేశాల్లో పనిచేస్తూ మన దేశానికి తమ శ్రమను డాలర్ల రూపంలో పంపుతున్న నిధులు కూడా దాదాపు అంతే మొత్తం. మనవాళ్లు విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ 135 బిలియన్ డాలర్లు పంపుతున్నారంటే మన కరెన్సీలో చెప్పాలంటే రూ.13 లక్షల కోట్లు. ఇదంతా తమ కుటుంబానికి, బంధువులకు, స్నేహితులకు, పుట్టిన ప్రాంతానికి దూరంగా బతుకుతూ వారు పంపుతున్న నిధుల విలువ. కానీ మన రాష్ట్ర పాలకులు వారికి ఇస్తున్న విలువ విదేశాల్లో టాయిలెట్‌లు కడుగుతూ సంపాదిస్తారనే చీదరింపు వ్యాఖ్యానం. దేశం సంక్షోభంలో ఉన్నా పాలకుల విలాసాలకు లోటేమీ లేదు. వారి వాహనాల సంఖ్యకు లోటు లేదు. విదేశీ ఆక్రమణదారుల నుంచి దేశాన్ని రక్షించే సైనికులు ఎలాంటివారో తమ కష్టాన్ని డాలర్లలో సొంత దేశానికి పంపే ఈ ఉద్యోగులు అంతటి గౌరవానికి అర్హత ఉన్నవాళ్లు. అయితే బూతులను, అక్రమాలను నమ్ముకొని ఎదిగిన వారికి ఇలాంటి వారి విలువ తెలియదు . ఒకవైపు బంగారం, క్రూడ్ ఆయిల్ బిల్లులు దేశాన్ని కుంగదీస్తుంటే..మరో వైపు పులిమీద పుట్రలా స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్‌లు నిధులు వెనక్కి తీసుకోవటం దేశానికి భారంగా పరిణమించింది. 2025లో స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్‌లు రూ.1.58 లక్షల కోట్లు ఉపసంహరించుకుంటే, 2026లో ఒక్క జనవరిలోనే రూ.35,962 కోట్లు ఉపసంహరించుకున్నారు. వీటన్నిటి వల్ల రూపాయి బలహీనపడుతున్నది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లోనూ దేశానికి ఆశాకిరణాలుగా నిలుస్తున్నారు విదేశాల్లో పనిచేస్తున్న మన భారతీయ ఉద్యోగులే. వారు పంపే నిధులే మన దేశానికి శ్రీరామరక్ష. తాజా అంచనాల ప్రకారం మన దేశానికి 2026లో 140 బిలియన్ డాలర్ల వరకు రెమిటెన్స్ రావచ్చునని అంచనా. స్థానికంగా తమకు మంచి అవకాశాలు లేక విదేశాలకు వెళ్లి మాతృదేశాన్ని ఆర్థికంగా ఆదుకుంటున్న వారిని గౌరవించే సంస్కారం పాలకులకు ఉండాలి. మంది సొమ్ము మీద బతకటం తప్పు..కానీ టాయిలెట్లు కడిగి సంపాదించటం తప్పు కాదు.

# యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**విజేతలకు బహుమతులు అందజేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

గ్రామీణ ప్రాంతాల లో నీ యువత క్రమశిక్షణ తోపాటు, నాయకత్వ లక్షణాలతో క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో గత వారం నుంచి నిర్వహించిన ఆర్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ముఆయన ముఖ్య అతిథులుగా హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కావని, యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి స్నేహభావాన్ని పెంపొందించే సాధనమన్నారు. ముఖ్యంగా క్రికెట్ ఆటలో గెలుపు, ఓటములు సహజమని, కానీ క్రీడాస్ఫూర్తి అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలవాలనే లక్ష్యంతో ఆడాలని, అదే సమయంలో పరస్పర గౌరవం మరియు క్రమశిక్షణను పాటించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి టోర్నమెంట్‌లు మంచి అవకాశాలుగా నిలుస్తాయని పేర్కొంటూ, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని యువతకు ఆకాంక్షించారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ



కార్యక్రమంలో, వెల్దండ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్టా రామిరెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కల్వకుర్తి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గణేష్, మాజీ సర్పంచ్ పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, తాజుదిన్, రాజు, రమేష్, నగేష్, వార్డు సభ్యులు నరేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ కురుమూర్తి నీ సన్మానించిన సర్పంచ్ కృష్ణ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండల నూతన ఎస్.ఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కురుమూర్తి నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మార్చాల గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో,బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డొక్కా లింగమయ్య, వార్డు సభ్యులు బాలరాజు, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అల్లుడు కృష్ణ, చెదురుపల్లి మహేష్ పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం దేవుని పడకల్ తండా గ్రామ పంచాయతీలో మూడవత్ బుడియా మృతి చెందడం జరిగింది. దేవుని పడకల్ మాజీ ఎంపీటీసీ మూడవత్ రఘు నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అలాగే గ్రామ సర్పంచ్ తన వంతుగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ మాజీ ఎంపీటీసీ మూడవత్ రఘు నాయక్, గ్రామ సర్పంచ్ కేతావత్ శ్రీను,ఉప సర్పంచ్ మూడవత్ భాస్కర్ మాజీ సర్పంచ్ మూడవత్ సక్రి కిషన్ వార్డు సభ్యులు మూడవత్ శోభ శ్రీను మూడవత్ శ్రీను మూడవత్ రుకి బాషా మూడవత్ గోగ్లీ కిష్ట మూడవత్ సక్రి కిషన్ గ్రామ పెద్దలు కేతావత్ టిక్యా నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రెండు నెలలుగా వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు



**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండలంలోని గుండాల సమీపంలో ఏకలవ్య గురుకుల పాఠశాల వద్ద మిషన్ భగీరథ నీరు గత రెండు నెలలుగా వృధాగా పోతున్నా.. అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెల్దండ నుంచి సిరసనగండ్ల వరకు రోడ్డు విస్తరణ పనులలో భాగంగా పనిచేస్తున్న సమయంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిపోవడం జరిగిందని స్థానికులు తెలిపారు. లీకేజీల వల్ల వేల లీటర్ల స్వచ్ఛమైన త్రాగునీరు వృధాగా రోడ్లపాలై పోతుంది. వేసవికాలంలో భూగర్భ జలాలు అడుగంటి ప్రజలు గుక్కెడు నీటి కోసం ఇబ్బంది పడుతున్న సమయంలో కూడా మిషన్ భగీరథ అధికారులు స్పందించకపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు త్రాగునీరు కూడా నెలలు తరబడి ఉండడంతో నాచు పేరుకొని కలుషితంగా మారిపోయిందని ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సూదిని రాంరెడ్డి నీ సన్మానించిన మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఆమనగల్ పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మీ గార్డెన్ లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదిని రాంరెడ్డి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ ఛైర్మెన్ గా పదవి ప్రమాణ స్వీకారం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మరియు సూదిని రాంరెడ్డి ని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వెల్దండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యెన్నం భూపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ , గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ నీ సన్మానించిన వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఆమనగల్ పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మీ గార్డెన్ లో మాడుగుల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదిని రాంరెడ్డి గ్రామ పంచాయతీ తెలంగాణ రాష్ట్ర ట్రిబ్యునల్ ఛైర్మెన్ గా పదవి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మరియు సూదిని రాంరెడ్డి ని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన, వేల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసమూర్తి, ఎం అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మాదాయి పల్లి గ్రామ ఉప సర్పంచ్ చిలకం ఆంజనేయులు నాయకులు శ్రీనివాసు గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి చేయూత

**లక్ష రూపాయలు విరాళం అందజేసిన కానుగుల జోగయ్య కన్యాకుమారి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు రూ,1 లక్షల విరాళాన్ని ఆలయం కమిటీ సభ్యులకు మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆలయాల నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని మాజీ మండల అధ్యక్షుడు జోగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుద్దేటి ప్రభాకర్ దామోదర్ రెడ్డి శ్రీదేవి సింహారెడ్డి మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్ వార్డు సభ్యులు జంగిలి ఆనంద్, శేఖర్ పిల్లి దేవేందర్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ప్రవీణ్,బిట్టి సైదులు, టైలర్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు



## పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ నీ సన్మానించిన మండల అధ్యక్షుడు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఆమనగల్ పట్టణ కేంద్రంలోనీ శ్రీ లక్ష్మీ గార్డెన్ లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదిని రాంరెడ్డి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ ఛైర్మెన్ గా పదవి ప్రమాణ స్వీకారం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి సూదిని రాంరెడ్డి ని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తలకొండపల్లి మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూదిని రాంరెడ్డి నీ సన్మానించిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఆమనగల్ పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మీ గార్డెన్ లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదిని రాంరెడ్డి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ ఛైర్మెన్ గా పదవి ప్రమాణ స్వీకారం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి సూదిని రాంరెడ్డి ని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి తిరుపతి ప్రసాదం అందజేసిన మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం స్వామివారి లడ్డు ప్రసాదం ఎమ్మేల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి అందజేశారు. కార్యక్రమంలో, పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్, డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, వార్డు సభ్యులు పసునోజు వాణి పురుషోత్తం, ముదికొండ రమేష్, మసిగుండ్ల వెంకటేష్ ,మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యూత్ లీడర్షిప్ సదస్సు

**నిర్మల్ :** "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ గాంధీ సాంకేతిక శిక్షణ కేంద్రం (ఐటిఐ) లో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. "యూత్ లీడర్ షిప్ సమ్మిట్" అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాలు,

# అన్నదాతకు 'తరుగు' గుబులు.. మిల్లుల వద్ద నిలువుదోపిడీ..

## క్వింటాలుకు 12 నుండి 13 కిలోల కోత..
## సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామంలో మధ్యవర్తులు,రైస్ మిల్లర్ల మాయాజాలం..
## ప్రభుత్వ నిబంధనలు కాగితాలకే పరిమితం
## ఆవేదనలో తెలంగాణ వరి రైతులు..

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఆరుగాలం శ్రమించి, చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకుందామని వస్తున్న అన్నదాతకు కొనుగోలు కేంద్రాల్లో, రైస్ మిల్లుల వద్ద కోలుకోలేని దెబ్బ తగులుతోంది. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం దళారులు, కొందరు రైస్ మిల్లర్లదే రాజ్యంగా నడుస్తోంది. తేమ శాతం, నాణ్యత సాకుతో క్వింటాలుకు ఏకంగా 12 నుండి 13 కిలోల ధాన్యాన్ని 'తరుగు' పేరుతో అడ్డగోలుగా కటింగ్ చేస్తూ రైతుల పొట్ట కొడుతున్నారు. నిబంధనలు వేరు.. క్షేత్రస్థాయి చిత్రాలు వేరు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యంలో తేమ శాతం నిర్దేశిత పరిమితిలో ఉంటే ఒక్క కిలో కూడా తరుగు తీయకూడదు. ఒకవేళ స్వల్పంగా తేమ ఉంటే గరిష్టంగా 4 లేదా 5 కిలోల వరకు మినహాయింపు ఇవ్వడానికి వీలుంటుంది. కానీ, క్షేత్రస్థాయిలో సీన్ దానికి భిన్నంగా ఉంది. దళారులు, మిల్లర్లు కుమ్మక్కై రైతును నిలువునా ముంచుతున్నారు.రాత్రింబగళ్లు కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తెస్తే.. తరుగు పేరుతో సగం లాభం మిల్లర్ల ఖాతాలోకి పోతోంది. అడిగితే ధాన్యం తీసుకోబోమని బెదిరిస్తున్నారు. మా బాధలు పట్టించుకునేవారే లేరు.ఒక బాధిత రైతు ఆవేదన దోపిడీ జరుగుతోంది ఇలా.. సాకుల వెతుకులాట: ధాన్యంలో పొట్టు ఎక్కువ ఉందనో, గింజ గట్టిగా లేదనో, తేమ శాతం ఎక్కువగా ఉందనో రకరకాల సాకులు చెప్తారు.టన్నుల కొద్దీ నష్టం.. కోట్లలో దోపిడీ

ఒక ఎకరానికి సగటున 25 నుండి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తే.. క్వింటాలుకు 12 కిలోల చొప్పున ఒక్కో రైతు దాదాపు 3 నుండి 4 క్వింటాళ్ల పంటను ఉచితంగా మిల్లర్లకు సమర్పించుకోవాల్సి వస్తోంది. ప్రస్తుత మద్దతు ధర ప్రకారం చూసుకున్నా, ఒక్కో రైతు వేల రూపాయలు నష్టపోతున్నారు. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా దళారులు, మిల్లర్లు కలిసి రైతుల శ్రమను కోట్లాది రూపాయల దోపిడీగా మార్చుకుంటున్నారు.

అధికారుల నిమ్మకు నీరెత్తిన చందంప్రభుత్వం కొనుగోలు






కేంద్రాలను పర్యవేక్షించడానికి అధికారులను నియమించినప్పటికీ, వారి తనిఖీలు కేవలం నామమాత్రంగానే సాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. మిల్లుల వద్ద దళారుల హవా నడుస్తున్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్షణ చర్యలు అవసరంఅన్నదాతను ఈ దళారుల దోపిడీ నుండి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద నిరంతర నిఘా ఉంచాలి.

**అక్రమంగా తరుగు తీసే మిల్లర్లపై, దళారులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.**

రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూస్తూ, ప్రతి గింజనూ ప్రభుత్వమే బాధ్యతగా కొనుగోలు చేయాలి.అప్పుడే 'రైతు రాజకీయం' కాకుండా, నిజమైన 'రైతు రాజ్యం' సాధ్యమవుతుంది.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ఖరీఫ్ సీజన్ రైతులకు అవగాహన కార్యక్రమం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మహమ్మదాబాద్ మండలం లో మొకర్లబాద్ గ్రామ పంచాయతీ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ పరిమల్ కుమార్ రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వానాకాలం ప్రారంభంలోనే రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా క్షేత్రస్థాయిలోని రైతులకు ఖరీఫ్ సీజన్‌లో అధిక దిగుబడులను ఇచ్చేటువంటి నూతన వంగడాలు, రకాలపై మరియు ఆరుతడి వరి సాగు చెయ్యడం వల్ల కలిగే ప్రయోజనాలను, పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలను, సమగ్ర ఎరువుల నిర్వహణ గురించి వివరిస్తూ యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి, సహజ వ్యవసాయం మరియు పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు డాక్టర్ పరిమల్ కుమార్ అవగాహన కల్పించడం జరిగింది. రైతులు వరి గడ్డిని కాల్చడం వల్ల కలిగే నష్టాలను, లోతైన దుక్కి చెయ్యడం వలన కలిగే ప్రయోజనాన్ని రైతులకు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లక్ష్మీ, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మైబయ్య, నరసింహా రెడ్డి, ముకుందం,గోపాల్, బాల కిష్టయ్య, మండల వ్యవసాయ అధికారి నరేందర్, వ్యవసాయ విస్తరణ అధికారి నిఖితా, మరియు రైతులు పాల్గొన్నారు.

## అప్పుల భారంతో యువకుడు ఆత్మహత్య

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట**

జిల్లా జగదేవ్‌పూర్ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన బోనకల్లూరి వెంకటేష్, తండ్రి నర్సయ్య , వయస్సు 30 సంవత్సరాలు, కులం కుమ్మరి, వృత్తి వ్యవసాయం, తన భార్య శిరీష ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, గత కొంతకాలంగా వారి ఇంటి నిర్మాణం జరుగుతుండగా, ఆ నిర్మాణం కోసం కొంతమంది వద్ద అప్పులు చేయవలసి వచ్చింది. అప్పుల భారంతో బోనకల్లూరి వెంకటేష్ మానసికంగా బాధపడుతూ ఉండేవాడని మంగళవారం నాడు ఉదయం సుమారు 7:00 గంటలకు అతని భార్య బోనకల్లూరి శిరీష, పని నిమిత్తం రాయవరం గ్రామానికి వెళ్లింది. సాయంత్రం సుమారు 6:30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చి తలుపులు తెరవడానికి ప్రయత్నించగా తలుపులు తెరుచుకోలేదు. దీంతో ఇరుగు పొరుగు సాహాయంతో తలుపులు తెరిచి చూడగా, వెంకటేష్ చీరతో ఇంటి దూలానికి ఉరివేసుకొని మృతిచెందిన స్థితిలో కనిపించాడు.మంగళవారం నాడు మధ్యాహ్నం 1:00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల మధ్యలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆయన ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు.మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం,

**పాల ఉత్పత్తిదారులకు మెరుగైన సేవలు అందించాలి, మోడల్ స్కూల్ స్థలాలను పరిశీలించిన,కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు పరిస్థితులపై ఆయన సమీక్ష నిర్వహించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఏటీసీ సెంటర్‌కు అవసరమైన 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఏటీసీ నిర్మాణంతో పాటు ప్రత్యేక మోడల్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన స్థలాలపై అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం గ్రామంలో ఆధునిక సదుపాయాలతో ఇటీవల ప్రారంభించిన మిల్క్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్, పాల ఉత్పత్తిదారులకు అందుతున్న సేవలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పాల సేకరణ, టెస్టింగ్ విధానాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పశువైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి పశుసంవర్ధక సేవలు గ్రామస్థులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.



విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆధునిక హంగులతో నిర్మిస్తున్న పాఠశాల భవనం, ఆరోగ్య కేంద్రం త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సంప్ పనులను పరిశీలించిన కలెక్టర్, పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని సూచించారు. అండర్ డ్రైనేజ్ నీటిని శుద్ధి చేసే విధంగా నిర్మిస్తున్న శుద్ధి కేంద్రాన్ని పరిశీలించి, గ్రామాల పారిశుద్ధ్య పరిస్థితుల మెరుగుదల ప్రజారోగ్యానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్, విద్య, వైద్య సేవల వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని అధికారులను హెచ్చరించారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమం ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ఉండాలని, పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని పేర్కొన్నారు. అధికారులు గ్రామస్థులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. అంతకుముందు కలెక్టర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు కలెక్టర్‌కు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవ సహాయం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి విజయకుమార్, డీఈఓ రమేష్ కుమార్, డివిజన్ మరియు మండల స్థాయి అధికారులు గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యాభై శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు పంపిణి



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట**

జిల్లా జగదేవ్‌పూర్ మండలంలోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రంలో పచ్చి రొట్ట ఎరువుల విత్తనాల జనుము పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు 50 శాతం సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె. రవీందర్ రెడ్డి పాల్గొన్ని ఈ సందర్భంగా వంటేరు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువుల పంటలైన జనుము జీలుగ, పిల్లి పెసర పంటలు సాగు చేయడం ద్వారా నేల సారవంతం పెరిగి, పంటల దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పచ్చి పచ్చిరొట్ట ఎరువుల పంటలను విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలానికి ఈ వాన కాలానికి జనుము 70 క్వింటాళ్లు, జీలుగ 130 విత్తనాలు కేటాయించబడ్డాయని, ఇప్పటివరకు 70 క్వింటాళ్ల జనుము అందుబాటులోకి వచ్చాయని, రెండు మూడు రోజుల్లో జీలుగు విత్తనాలు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై అందిస్తున్న ఈ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనుము 40 కేజీల బస్తా పూర్తి ధర రూ.6220 గాను 50 శాతం సబ్సిడీ పోగా రూ.3110 చెల్లించాలని అన్నారు. అలాగే జీలుగ 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.4905 గాను 50 శాతం సబ్సిడీ పోగా రూ.2452.5 చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యం ఏ ఓ వసంత రావు, వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ ఖలీల్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ టెంపుల్ వద్ద బోర్ బావి తవ్వించిన ఇమ్మడి శివలక్ష్మి జహాంగీర్

**ముఖ్యతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి జగదేవపూర్ యస్ సి వాసులు**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట**

జిల్లా జగదేవపూర్ లో ఎస్ సి నల్ల పోచమ్మ టెంపుల్ నూతనంగా నిర్మించిన ఆలయ ప్రాంగణంలో త్రాగునీటి సమస్య ఉన్నదని ఎస్సీ వాసులు విన్నవించుకోగ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్ ను అడగగా వెంటనే స్పందించి బోర్ బావి తవ్వించడానికి అంగీకరించారని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆలయానికి సరిపడ నీళ్లు రావాలని ఆ నల్ల పోచమ్మ తల్లి ని కోరుకుంటున్నామని అలాగే ఆ తల్లి దీవెనలు ఆశీర్వాదాలు ఎల్లవేళలా ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆ తల్లిని వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ కరుణాకర్ రాగుల రాజు ఎండీ అజీజ్ , మల్లికార్జున్ రెడ్డి, అమర రాము మహేందర్ రెడ్డి గొల్లపల్లి సర్పంచ్ మహేష్ యాదవ్ మచ్చ యాదగిరి ఆంజనేయులు దండే వెంకటేష్ మధుసూదన్ రెడ్డి మచ్చ చంద్రయ్య,కోరమైన యాదగిరి ధర కర్ణాకర్ గడ్డం కనకయ్య సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పనుల పరిశీలన

**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామంలో జూలపల్లి సర్పంచ్ పోలసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో ఉదయ భాస్కర్ అర్చన దీపక్ శశి ఆదర్శన్ బృందం ఎన్టిపిసి ప్రభావిత ప్రాంతం కాబట్టి గతంలో ఏమైనా ఎన్టిపిసి చేసిన పనులు ఉన్నాయా ఇంకా చేయబోయే పనుల గురించి గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే మౌలిక వసతుల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్ వార్డు సభ్యులు ఇరుగు రాల రమేష్ ఇరుగురాళ్ల రాజు బొల్లంపల్లి సంతోష్ కుమార్ బండి శంకర్ సంతోష్ కుమార్ సోప్పరి యుద్ధ మారి పద్మ సాగర్ల సౌజన్య పంచాయతీ కార్యదర్శి గుమ్మడి సదయ్య కారోబార్ల భూమయ్య ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# రైతుల పట్ల రాజకీయం వద్దు

ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు..
రాష్ట్రంలోనే వరి కొనుగోళ్లో నాల్గవ స్థానంలో పెద్దపల్లి నియోజకవర్గం..
అక్రమ దందాల గురించి మీకు తెలిసినంత మాకెవ్వరికి తెలియదు..
మట్టి అమ్ముకునే చరిత్ర మీది..
పార్టీలకు అతీతంగా పని చేస్తున్నాం..
నియోజకవర్గంలో పారదర్శకంగా కొనుగోలు ప్రకియ జరుగుతుంది..
గతంలో రైతన్నల నడ్డి విరిచింది మీరు కాదా..?
తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఘనత మా ప్రభుత్వానిది..
ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులుశ్రీ చింతకుంట విజయ రమణ రావు..ఝ





అగ్నిధారన్యూస్ పెద్దపల్లి

పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..

**ఈ సందర్భంగా మాట్లాడుతూ..**

రైతుల విషయంలో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా పని చేస్తున్నామని పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం మొక్కజొన్న కొనుగోలు విషయంలో మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడటాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో రైతులకు సంబంధించిన కొనుగోళ్లు పారదర్శకంగా జరుగుతున్నాయని వివరించారు. మంగళవారం మనోహర్ రెడ్డి మాటలను వింటుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉన్నాయని అన్నారు. మాటలు ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని మా ప్రభుత్వంపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడే అర్హత మనోహర్ రెడ్డి కి లేదని వారి హయంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలో క్వింటాలుకు పది నుండి పదిహేను కిలోల వరకు కోతలు విధించి రైతుల నడ్డి విరిచిన ఘనత వారిదే అని ఆ విషయం ఎక్కడి వెళ్లినా రైతులు చెబుతారని అన్నారు. రాష్ట్రంలోనే వరి ధాన్యం కొనుగోళ్లో పెద్దపల్లి రాష్ట్రంలో నాలుగోవ స్థానంలో ఉందని గుర్తు చేశారు. మనోహర్ రెడ్డికి తెలిసినంత అక్రమ దందాల గురించి మాకెవ్వరికి తెలియదని వారి ప్రభుత్వ హయంలో ఇసుక మాఫియా మట్టి అక్రమ దందాలు చేసింది ఎవరో అని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సాగునీరందించక అరిగోస పెట్టి అన్నదాతల ఆదాయానికి గండికొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు టేలాండ్ ప్రాంతానికి వరకు సాగునీరు అందించి రైతన్న మొహంలో ఆనందం చూసామని రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట విషయంలో కూడా ఎలాంటి కోతలు లేకుండా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేస్తూ రైతులకు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం సేకరించిన మక్కలకు మార్కెటింగ్ లేకున్నప్పటికీ నష్టాన్ని భరిస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ పాలనలో అప్పటి ప్రజాప్రతినిధులు కొనుగోళ్లలో పూర్తి స్థాయిలో రైతులకు అన్యాయం చేశారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని మనోహర్ రెడ్డి శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు మట్టి అక్రమ దందాలు చేసి వారి విద్యాసంస్థల్లో నిలువ చేసుకున్న విషయం కూడా ప్రజలకు తెలుసని గతంలో పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ గోదాం రేకులు కూడా ఎత్తుకుపోయిన ఘనత మాజీ ఎమ్మెల్యే దే అని ఇలా చెప్పుకుంటూ పోతే మీ లీలలు ఇంతా అంత కావని ఎద్దేవ చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ వారికి కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదని కేటీఆర్ మరియు హరీష్ రావు ప్రమేయంతో ప్రజా ప్రభుత్వంపై లేని పోనీ ప్రెస్ మీటులు పెట్టి విమర్శలు చేస్తామంటే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడక్కడ ఉన్న మీ తాబెదరులతో రైతులను మధ్యపెట్టి కొనుగోలు కేంద్రాల వద్ద గందరగోళాలు చేస్తామంటే సహించేది లేదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అన్నయ్య గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ-బీ.. ఆఫర్లు తగ్గినా.. పెరిగిన ప్యాకేజీలు!



ప్రపంచవ్యాప్తంగా ఐటీ, టెక్నాలజీ రంగాల్లో ఒడిదొడుకులు ఉన్నప్పటికీ దేశీయ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - బాంబే' (ఐఐటీ-బీ) తన సత్తాను చాటుకుంది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్లేస్‌మెంట్ నివేదికను ఐఐటీ బాంబే తాజాగా విడుదల చేసింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మొత్తం ఉద్యోగ ఆఫర్ల సంఖ్య స్వల్పంగా తగ్గినప్పటికీ విద్యార్థులకు లభించిన సగటు, మధ్యస్థ వేతన ప్యాకేజీలు మాత్రం 10 శాతానికి పైగా పెరగడం విశేషం. జులై 2024 నుంచి జూన్ 2025 మధ్య రెండు విడతలుగా ఈ ప్లేస్‌మెంట్ ప్రక్రియ సాగింది.

**తగ్గిన ఆఫర్లు.. పెరిగిన డిమాండ్**

ఈ ఏడాది ప్లేస్‌మెంట్ సీజన్‌లో విద్యార్థులు మొత్తం 1,422 ఉద్యోగ ఆఫర్లను అంగీకరించారు. ఇందులో అంతర్జాతీయ కంపెనీలు ఆఫర్ చేసిన 65 గ్లోబల్ ఆఫర్లు కూడా ఉన్నాయి. ఐఐటీ-బీలో ఈసారి రిజిస్టర్ చేసుకున్న విద్యార్థుల సంఖ్య స్వల్పంగా 2% పెరిగి 2,469 కి చేరింది. వీరిలో 2,040 మంది విద్యార్థులు రెండు దశల్లోనూ క్రియాశీలకంగా పాల్గొన్నారు. అయితే, కొన్ని గ్లోబల్ కంపెనీలు నియామకాల్లో ఆచితూచి వ్యవహరించడంతో మొత్తం ఆఫర్ల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే సుమారు 3.5% మేర తగ్గింది. భారీ ప్యాకేజీలు సాధించిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఉద్యోగం సాధించిన వారి సగటు వార్షిక వేతనం రూ.26.45 లక్షలుగా ఉంది.

**రంగాల వారీగా నియామకాలు**

ఇంజినీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలు ఎప్పటిలాగే సింహభాగాన్ని ఆక్రమించగా.. కన్సల్టింగ్, ఫైనాన్స్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ రంగాలు గట్టి పోటీనిచ్చాయి.

| రంగం | కంపెనీల సంఖ్య | లభించిన ఆఫర్లు |
|---|---|---|
| ఇంజినీరింగ్ విభాగం | 96 | 429 |
| ఐటీ | 124 | 393 |

గమనిక: ఐటీ రిక్రూటర్లలో 99 కంపెనీలు కేవలం కోర్ సాఫ్ట్‌వేర్ పాత్రల కోసమే విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయి.

**బీటెక్, కంప్యూటర్ సైన్స్‌దే జోరు**

కోర్సుల వారీగా చూస్తే బీటెక్, డ్యూయల్ డిగ్రీ విద్యార్థులకు కంపెనీల నుంచి భారీ డిమాండ్ వ్యక్తమైంది. బీటెక్‌కు సంబంధించి దాదాపు 82 శాతం ప్లేస్‌మెంట్ రేటు నమోదైంది. డ్యూయల్ డిగ్రీ పరంగా 80 శాతం మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. 72 శాతానికి పైగా ఎంటెక్ విద్యార్థులు ప్లేస్‌మెంట్లు పొందారు. అత్యంత డిమాండ్ ఉన్న కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో రిజిస్టర్ చేసుకున్న 277 మంది విద్యార్థులలో 258 మంది అత్యుత్తమ ప్యాకేజీలు పొందారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలు కూడా మెరుగైన ప్లేస్‌మెంట్ గణాంకాలను నమోదు చేశాయి.

**పీహెచ్‌డీల చూపు.. స్టార్టప్‌ల వైపు!**

ఇతర రెగ్యులర్ కోర్సులతో పోలిస్తే పీహెచ్‌డీ విద్యార్థుల ప్లేస్‌మెంట్ గణాంకాలు తక్కువగా ఉన్నాయి. అయితే దీనికి కారణం ఉద్యోగాలు లేకపోవడం కాదు; గ్రాడ్యుయేటింగ్ పరిశోధకులు కార్పొరేట్ ఉద్యోగాల కంటే పోస్ట్-డాక్టోరల్ ఫెలోషిప్‌లు, సొంతంగా స్టార్టప్ వెంచర్లను ప్రారంభించడానికే మొగ్గు చూపడం వల్లనేనని నివేదిక స్పష్టం చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరి గంటలో కోలుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో ఓ దశలో 600కు పైగా పాయింట్ల నష్టాలను చవిచూసిన నిఫ్టీ లాభాల్లో ముగియడం గమనార్హం. ఆసియా మార్కెట్‌లు చాలా వరకు నష్టాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్‌లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 74,806. 49 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,200.85) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,529.41 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివర్లో కోలుకుని 117.54 పాయింట్ల లాభంతో 75,318.39 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 41 పాయింట్ల లాభంతో 23,659 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 96.83గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బీఈఎల్, టెక్ మహీంద్రా, ఎటెర్నల్, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 109 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా..



బంగారం ఔన్సు 4491 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఘనంగా మద్దెల దినేష్ జన్మదిన వేడుకలు

**ఆశ్రమ పిల్లలకు పుస్తకాల పంపిణీ.. అన్నదానం నిర్వహణ**

అగ్ని ధార న్యూస్,(రామగుండం):

సామాజిక పోరాట నాయకులు, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఖని ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం తబితా ఆశ్రమంలో ఆశ్రమ పిల్లల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ దినేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు పిల్లలతో కలిసి రామగుండం రైల్వే స్టేషన్, చిల్డ్రన్స్ పార్క్‌ను సందర్శించారు. అనంతరం ఆశ్రమ పిల్లలకు నోట్‌బుక్స్, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని మద్దెల దినేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ ప్రజా సంఘాల నాయకులు ఎం.ఏ. గౌస్, వై. లెనిన్ పాల్గొన్నారు. అలాగే మార్కండేయ కాలనీలో నిర్వహించిన వేడుకల్లో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. రాత్రి గోదావరిఖని చౌరస్తాలోని మాల సంఘం కార్యాలయంలో కూడా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు మాలేం మదు, కడమండ శ్రీహరి, మద్రి ఐలయ్య, నంది నరేశ్, అందుగుల లింగయ్య, రమేశ్, కొండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ అసిస్టెంట్ కమిషనర్‌కు నేతకాని మహర్ సేవ సంఘం సన్మానం

**గౌతమ బుద్ధుని ప్రతిమ అందజేత**

అగ్నిధార న్యూస్,(మంచిర్యాల):

లేబర్ అసిస్టెంట్ కమిషనర్ దుర్గం క్రాంతికుమార్‌ను నేతకాని మహర్ సేవ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు గౌతమ బుద్ధుని ప్రతిమను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుర్గం స్వామి, దుర్గం చరణ్ దాస్, జాడి మాధవి, డాక్టర్ జుమిడి జోగేందర్, దుర్గం రాజయ్య, గోదారి లింగమూర్తి, దుర్గం అన్నారావు, జుమిడి రాజేష్, సెగ్యం చంద్రమ్మ, జాడి కళ, దుర్గం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యాభై శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు



అగ్నిధారన్యూస్ పెద్దపల్లి

జిల్లా కేంద్రంలో పచ్చి రొట్ట ఎరువుల విత్తనాల జనుము పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై రైతులకు 50 శాతం సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొన్ని మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువుల పంటలైన జనుము జీలుగ, పిల్లి పెసర పంటలు సాగు చేయడం ద్వారా నేల సారవంతం పెరిగి, పంటల దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పచ్చిరొట్ట ఎరువుల పంటలను విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాకు ఈ వాన కాలానికి జనుము జీలుగ పిల్లి పిసర విత్తనాలు కేటాయించబడ్డాయని, అన్నారు. ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై అందిస్తున్న ఈ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ నూగిళ్ల మల్లయ్య, వ్యవసాయ అధికారి నాగర్జున, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసి చరిత్ర సృష్టిస్తాడు.. వైభవ్ సూర్యవంశీపై కుంబ్లే ప్రశంసలు



**న్యూఢిల్లీ:** టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై.. మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే ప్రశంసలు కురిపించారు. విండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసే సత్తా వైభవ్‌కు ఉన్నట్లు చెప్పారు. సూర్యవంశీ తన బ్యాటింగ్ శైలితో ఆకట్టుకుంటున్నట్లు తెలిపారు. ఐపీఎల్‌లో ఓ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉన్నది. అయితే ఆ రికార్డును సూర్యవంశీ అధిగమిస్తాడని కుంబ్లే అభిప్రాయపడుతున్నారు. మంగళవారం లక్నోతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆరు సిక్సర్లు కొట్టాడు. దీంతో ఇప్పటి వరకు ఈ సీజన్‌లో సూర్యవంశీ 53 సిక్సర్లు బాదాడు. అయితే గతంలో క్రిస్ గేల్ ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధికంగా 59 సిక్సర్లు బాదాడు. ఇక ఆ సిక్సర్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం సూర్యవంశీకి ఉన్నట్లు కుంబ్లే పేర్కొన్నారు. ఆర్ఆర్ జట్టుకు లీగ్ దశలో మరో మ్యాచ్ ఆడనున్నది, ఒకవేళ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే, అప్పుడు గేల్ రికార్డును కచ్చితంగా సూర్యవంశీ బ్రేక్ చేస్తాడని కుంబ్లే అన్నారు. వైభవ్‌కు సిక్సర్లు కొట్టే సత్తా ఉందని, అతను కవర్ మీదుగా చాలా ఈజీగా సిక్సర్ కొడుతున్నాడని, దిగ్వేశ్ రాథీ బౌలింగ్‌లో పలుమార్లు ఆ షాట్ ఆడాడనని, ఆ ట్యాలెంట్‌ను పొగిడేందుకు తనకు మాటలు రావడం లేదని కుంబ్లే అన్నారు. చాలా స్పెషల్ ట్యాలెంట్ ఉందని చెప్పారు. అతని మైండ్‌సెట్ కూడా చాలా భిన్నంగా ఉందని, మాట్లాడిన ప్రతిసారీ చాలా పరిపక్వతతో మాట్లాడినట్లుగా ఉంటుందన్నారు. చిన్న వయసులోనే అతను పెద్ద స్టార్ అయిపోయాడని, కానీ చాలా ఒదిగా ఉంటున్నాడని, అంటే చాలా సుదీర్ఘమైన కెరీర్‌కు అతను సిద్ధమైనట్లు తెలుస్తోందని కుంబ్లే అభిప్రాయపడ్డారు.

గురువారం 21 మే 2026
అగ్నిధార



# ఒక్కసారి మోసం చేస్తే జీవితాంతం క్షమించకూడదా?

తెలిసో తెలియకో ఏదో ఒకసారి చీటింగ్ చేస్తే తప్పేం కాదంటోంది హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. అలా అని మోసం చేయడాన్ని తాను సమర్థించడం లేదని చెప్తోంది. రకుల్ కథానాయికగా నటించిన తాజా చిత్రం 'పతీ పత్నీ ఔర్ వో దో'. ఇటీవల రిలీజైన ఈ హిందీ సినిమా ఇప్పటివరకు రూ.30 కోట్లకు పైగా రాబట్టింది. పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో విజయవంతంగా ఆడుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ఆయుష్మాన్ ఖురానా, హీరోయిన్లు సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ ఓ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పుడు పార్ట్‌నర్ మోసం చేస్తే ఒప్పుకుంటారా? అన్న ప్రశ్నకు ముగ్గురూ విభిన్నంగా స్పందించారు. మొదటగా సారా అలీ ఖాన్.. మోసం చేయడం సరికాదు, కానీ మోసం జరిగితే మాత్రం కచ్చితంగా సారీ చెప్పాలి అంది. దానికి రకుల్ కూడా అవునని వంత పాడింది. అయితే ఆయుష్మాన్ ఖురానా మాత్రం పెళ్లయ్యాక ప్రత్యేక షరతులుంటాయి.

ఒకవేళ ఏదైనా పొరపాటు జరిగి, దానికి బాధపడుతూ నిజాయితీగా సారీ చెప్పినప్పుడు క్షమించేయడమే ఉత్తమం. మనిషన్నాక చిన్నపాటి పొరపాట్లు చేస్తూనే ఉంటాడు. వాటిని పెద్దగా చూడకూడదు. అయితే పొరపాట్లు చేయడమే పనిగా పెట్టుకోవడం మాత్రం సరికాదు అన్నాడు. అలాగైతే ఒకసారి చీట్ చేస్తే క్షమించేయొచ్చా? అని సారా అడగ్గా కుదరదని రకుల్ బదులిచ్చింది. కానీ, అంతలోనే మళ్లీ మాట మార్చేసింది. 'ఎవరైనా అనుకోకుండా పొరపాటు చేస్తే మాత్రం క్షమించేయొచ్చు. ఎందుకంటే జీవితం చాలా పెద్దది. ఒక్క పొరపాటు చేసినందుకు జీవితాంతం అవతలి వ్యక్తిని క్షమించకుండా ఉండటం కరెక్ట్ కాదు. అలా అని ఇది నా జీవితానికి, నా భర్తకు వర్తించదు' అని రకుల్ పేర్కొంది.

# బర్త్‌డే రోజు తారక్ స్పెషల్ పోస్ట్.. వాటిని పరిచయం చేస్తూ..

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఇంట్లో కొత్త అతిథులు వచ్చి చేరాయి. రెండు అందమైన రామచిలుకలు తారక్‌తో కలిసి ఆడుకుంటున్నాయి. అందుకు సంబంధించిన ఫోటోలను ఎన్టీఆర్ తన బర్త్‌డే (మే 20) సందర్భంగా సోషల్ మీడియాలో షేర్ చేశాడు. వాటికి అసాహి, యూహి అని పేర్లు పెట్టినట్లు తెలిపాడు. ఇవి జపనీస్ పేర్లు. అసాహి అంటే సూర్యోదయం, యూహి అంటే సూర్యాస్తమయం అని అర్థం. జపాన్ దేశంపై తనకున్న ప్రేమతోనే పెంపుడు పక్షులకు జపనీస్ పేర్లు పెట్టినట్లు వెల్లడించాడు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.



**తారక్ కెరీర్ మొదలైందిలా..**

దివంగత నటుడు ఎన్టీరామారావు నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్. తాత ఎన్టీఆర్ నటించిన బ్రహ్మర్షి విశ్వామిత్రలో బాలనటుడిగా తొలిసారి తెరపై కనిపించాడు. నిన్ను చూడాలని చిత్రంతో హీరోగా మారాడు. స్టూడెంట్ నెం.1, ఆది, అల్లరి రాముడు, సింహాద్రి, ఆంధ్రావాలా, యమదొంగ, అదుర్స్, నాన్నకు ప్రేమతో, జనతా గ్యారేజ్, ఆర్ఆర్ఆర్.. ఇలా అనేక హిట్ చిత్రాల్లో నటించాడు.

**సినిమా**

చివరగా తెలుగులో దేవర: పార్ట్ 1తో హిట్ అందుకున్నాడు. హృతిక్ రోషన్ వార్ 2 మూవీతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. కానీ, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో డ్రాగన్ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ వచ్చే ఏడాది జూన్‌లో విడుదల కానుంది. అలాగే తారక్ చేతిలో దేవర 2 కూడా ఉంది.



# ఆకట్టుకునేలా 'రమణి కళ్యాణం' ట్రైలర్

ఈ మధ్యకాలంలో ప్రేక్షకులు భారీ యాక్షన్, హంగామా కంటే మనసుకు దగ్గరయ్యే కథలకే ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీతో కలిసి చూసేలా ఉండే క్లీన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్స్ కోసం ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అలాంటి ఓ మూవీ 'రమణీ కళ్యాణం'. ఇప్పటికే టీజర్, టైటిల్ సాంగ్‌తో ఆకట్టుకోగా ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ చేశారు. కోల్పోయిన ప్రతి వారి దగ్గర ఒక కథ ఉంటుంది అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది. సంజన ఆర్జే ఒ సింగర్. తనకి చుపులేదు. మరోవైపు నడవలేని స్థితిలో ఉంటాడు రాజ్. ఈ రెండు పాత్రల మధ్య ప్రేమ ఎలా పుట్టింది? చివరకు ఏమైందనేదే కాన్సెప్ట్. విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వం వహించారు. సూర్య వశిష్ట, దీప్షిక చంద్రన్ హీరోహీరోయిన్లుగా నటించారు. 'కోర్ట్' ఫేం రామ్ జగదీష్ డైలాగ్స్ రాశారు. మే 22న అంటే ఈ శుక్రవారమే సినిమా థియేటర్లలోకి రానుంది.

# ఫ్లాప్ ఇచ్చిన డైరెక్టర్‌తో చై మూవీ!



ఆనందం, రన్, సండైకోళి (పందెం కోడి), పయ్యా (ఆవారా), అంజాన్ (సికిందర్) వంటి పలు విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు లింగుస్వామి. నిర్మాతగానూ పలు సక్సెస్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ఈయన ఇటీవల మంచి హిట్ కోసం ప్రయత్నిస్తున్నారనే చెప్పాలి. సండైకోళి చిత్రంతో విశాల్‌కు సూపర్ హిట్ చిత్రాన్ని ఇచ్చిన లింగుస్వామి ఇటీవల దానికి సీక్వెల్‌గా పందెం కోడి 2 చిత్రాన్ని చేశారు. అది అంచనాలను అందుకోలేకపోయింది.

**చిన్న గ్యాప్ తర్వాత..**

ఆ తర్వాత టాలీవుడ్ హీరో రామ్‌పోతినేని కథానాయకుడిగా ది వారియర్ చిత్రాన్ని చేశారు. కానీ ఈ మూవీ కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. దీంతో చిన్న గ్యాప్ తీసుకున్న ఈయన సంగీత దర్శకుడు విద్యాసాగర్ వారసుడిని హీరోగా పరిచయం చేయడానికి సిద్ధం అయ్యారు. అయితే ఆ చిత్రం ఏమైందో గానీ తాజాగా నాగచైతన్యతో మూవీ చేయబోతున్నట్లు సమాచారం. ఇది మంచి యాక్షన్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టెయినర్‌గా ఉంటుందని సమాచారం. ఈ మధ్య తండేల్ చిత్రంతో మంచి సక్సెస్ అందుకున్న నాగ చెతన్య ప్రస్తుతం వృషకర్మ అనే భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం తర్వాత లింగుస్వామి దర్శకత్వంలో నటించే అవకాశం ఉంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తమిళంలో వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో కస్టడీ సినిమా చేసి చేతులు కాల్చుకున్న చై.. లింగుసామితో సినిమా చేస్తాడా? లేదా? చూడాలి!



## చిక్కుల్లో 'ధురంధర్ 2'.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు!

బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన బాలీవుడ్ భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' చుట్టూ ఇప్పుడు చట్టపరమైన వివాదం ముసురుకుంది. ఈ సినిమాలో సాయుధ దళాల రహస్యాలను, వారి కార్యకలాపాలకు సంబంధించిన సున్నితమైన వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందంటూ ఢిల్లీ హైకోర్టులో ఒక ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. సశస్త్ర సీమా బల్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దీపక్ కుమార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే బుధవారం ఈ కేసుపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమా అనేది కల్పిత కథ ఆధారంగా తెరకెక్కినప్పటికీ.. దేశ భద్రతా దళాల్లో పనిచేస్తున్న సిబ్బంది వ్యక్తం చేసిన ఆందోళనలను, అభ్యంతరాలను అంత తేలికగా తీసిపారేయలేం. ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను న్యాయస్థానం ఆదేశించింది. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్యధర్ కాంబినేషన్‌లో స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ధురంధర్ 2' గత మార్చి నెలలో విడుదలై సంచలన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం విదేశాల్లో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం, భారతీయ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఇండియాలో ఈ సినిమా జూన్ 4 నుంచి 'జియో హాట్‌స్టార్' వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్ కానుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com